జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి   బుధవారం 7 అక్టోబర్ 2026   సంపుటి : 17   సంచిక : 77   పేజీలు : 8   వెల : 1/-   RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA   http://www.prajajyothinews.com   Mail : prajajyothidaily@gmail.com

# 320 మండలాల్లో తీవ్ర కరువు

ఎల్‌నినో ప్రభావంపై ప్రాథమికంగా గుర్తించిన ప్రభుత్వం..

12 ప్రామాణిక అంశాలతో పూర్తిస్థాయి అంచనా

ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయాలి

అధికారులకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశం





హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో పంజా విప్పినట్లు ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. రాష్ట్రంలోని 18 జిల్లాల్లోని 320 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడినట్లు తేల్చింది. వీటితో పాటు ఈనెల రెండో వారం వరకు పరిస్థితులను గమనించి, కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించేందుకు, నిర్దేశించిన ప్రామాణిక అంశాల ప్రకారం సమగ్రంగా పరిశీలించి అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించారు. ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖపై మంగళవారం సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. కరువు తీవ్రత, దాని ప్రభావం, వివిధ రంగాలపై పడుతున్న ప్రభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కరువు ప్రభావిత మండలాలను గుర్తించనున్నారు. ఇందుకోసం జూన్ నుంచి సెపట?టంబర్ వరకు కొనసాగిన నైరుతి రుతుపవనాల కాలంలో నమోదైన వర్షపాతం, వర్షాల లోటు, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించనున్నారు. ఇందుకోసం ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జలాలు, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర శాఖల నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించాలని సీఎస్ ఆదేశించారు.

**12 ప్రామాణిక అంశాలతో కరువు అంచనా**

కరువు పరిస్థితులను నిర్ధారించేందుకు కేవలం వర్షపాతం లోటునే ప్రాతిపదికగా తీసుకోకుండా 12 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఆయా ప్రమాణాల ఆధారంగా మండలాల వారీగా కరువు తీవ్రతను అంచనా వేసి నివేదిక రూపొందించాల్సి ఉంటుంది. పంటల పరిస్థితి, భూగర్భ జలాలు, తాగునీటి లభ్యత వంటి అంశాలపై కూడా క్షేత్రస్థాయి వివరాలను నివేదికలో పొందుపరచనున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, ప్రమాణాలకు అనుగుణంగా కరువు ప్రభావిత మండలాలను గుర్తించే ప్రక్రియను చేపట్టాలని సంజయ్ జాజు స్పష్టం చేశారు. ఆయా శాఖల నుంచి వచ్చిన సమాచారాన్ని సమన్వయం చేసి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తుది నివేదిక రూపొందించాలని ఆదేశించారు.

**అఖిలపక్ష సమావేశానికి నివేదిక**

ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో ఏర్పడుతున్న కరువు పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ నివేదికకు ప్రాధాన్యత ఏర్పడింది. అఖిలపక్ష సమావేశంలో చర్చించేందుకు అవసరమైన వర్షపాతం, సాగు, తాగునీరు, భూగర్భ జలాలు, కరువు తీవ్రత తదితర అన్ని వివరాలను నివేదికలో పొందుపరచాలని సీఎస్ సూచించారు. అక్టోబర్ మాసాంతంలోగా నివేదికను పూర్తి చేసి ప్రభుత్వానికి అందించాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, కార్యదర్శులు దాసరి హరిచందన, గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

నిర్లక్ష్యానికి తావు లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి, తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి




**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** ఈవీఎం గోడౌన్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. సాధారణ పరిశీలన కార్యక్రమంలో భాగంగా గోడౌన్ లో భద్రపరిచిన ఎన్నికల సామగ్రి, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ కు ఏర్పాటు చేసిన సీల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని నిబంధనల ప్రకారం భద్రపరిచిన విధానాన్ని పరిశీలించారు.

# రాష్ట్రపతి భవన్‌లో తెలంగాణ నకాష్ కళా వైభవం!



చేర్యాల స్క్రోల్ పెయింటింగ్‌కు జాతీయ గౌరవం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా నకాష్ కళాకారులకు సన్మానం

**మేడిపల్లి (ప్రజా జ్యోతి)** శతాబ్దాల నాటి తెలంగాణ సంప్రదాయ కళారూపమైన చేర్యాల స్క్రోల్ పెయింటింగ్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణకు చెందిన ప్రముఖ నకాష్ కళాకారులు ధనలకోట నాగేశ్వర్, ధనలకోట సాయికిరణ్, ధనలకోట శ్రవణ్ కుమార్ రాష్ట్రపతి భవన్‌లో తెలంగాణ నకాష్ కళా వైభవాన్ని ప్రదర్శించి రాష్ట్రానికి విశిష్ట గుర్తింపు తీసుకువచ్చారు.రాష్ట్రపతి భవన్‌లో సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించిన ప్రతిష్టాత్మక అర్టీస్ట్ ఇన్ రెసిడెన్సీ కార్యక్రమంలో తెలంగాణ నకాష్ కళాకారులు పాల్గొన్నారు. 'వికసిత్ భారత్' ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని చేర్యాల చిత్రకళకు ప్రత్యేకమైన రంగులు, ఆకృతులు, కథన శైలితో పలు కళాఖండాలను రూపొందించారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, ప్రజాజీవనం, వైవిధ్యం, సాంస్కృతిక ఏకత్వాన్ని తమ కళాకృతుల్లో ఆవిష్కరించారు.

# ఫీర్జాదిగూడలో ఇష్టారాజ్య నిర్మాణాలు!



అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాల జోరు?

ముడుపుల ఆరోపణలు.. పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు



# ఈవీఎం గోడౌన్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నిర్లక్ష్యానికి తావు లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి, తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**






**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** ఈవీఎం గోడౌన్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, మంగళవారం సందర్శించి తనిఖీ చేశారు. సాధారణ పరిశీలన కార్యక్రమంలో భాగంగా గోడౌన్ లో భద్రపరిచిన ఎన్నికల సామగ్రి, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ కు ఏర్పాటు చేసిన సీల్స్‌ను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని నిబంధనల ప్రకారం భద్రపరిచిన విధానాన్ని పరిశీలించారు. ఎన్నికల సామగ్రి నిల్వ, నిర్వహణలో నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ఈవీఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ పరిసరాల్లో భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, సీసీటీవీ నిఘా, పోలీసు బందోబస్తు తదితర భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంల భద్రత, సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్,రాజేంద్రనగర్ తహశీల్దార్, వేర్‌హౌస్ ఇన్‌చార్జి బొమ్మ రాములు, ఎన్నికల విభాగం అధికారులు రవీంద్ర గుప్తా, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# త్రిలోక్ కొత్తపల్లిని సత్కరించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి





**ఉప్పల్ అక్టోబర్,6, ప్రజా జ్యోతి :** కాప్రా--ఈసీఐఎల్‌కు చెందిన యువ అథ్లెట్ త్రిలోక్ కొత్తపల్లి జపాన్ లో నిర్వహించనున్న 2026 జ2జ4జ (కంటినెంట్ 2 కంటినెంట్ 4 క్యాన్సర్ ) ఆసియ పాసిఫిక్ రైడ్ లో భారత్ తరఫున పాల్గొననున్న సందర్భం గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు.బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఈఅంతర్జాతీయ కార్యక్రమంలో ఆరు దేశాలకు చెందిన 58 మంది రైడర్లు పాల్గొంటున్నారు.అక్టోబర్ 9 నుంచి 20 వరకు జపాన్‌లో సుమారు 1,800 కిలోమీటర్ల సైకిల్ యాత్ర నిర్వహిస్తూ క్యాన్సర్ అవగాహన, చికిత్స పరిశోధనకు మద్దతు అందించ నున్నారు. త్రిలోక్ టీమ్/సెగ్మెంట్--3లో భాగంగా అక్టోబర్ 12 నుంచి 14 వరకు ఉఏదా, నాగానో నుంచి గిఫు వరకు సైకిల్ యాత్రలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ"ప్రపంచవ్యాప్తంగా 58 మంది ఈ గొప్ప సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటుండగా, వారిలో మన కాప్రా ప్రాంతానికి చెందిన యువకుడు త్రిలోక్ ఉండటం మనందరికీ ఎంతో గర్వకారణం. మన నియోజకవర్గ యువతకు త్రిలోక్ ఒక ఆదర్శంగా నిలుస్తున్నారు. ఫిట్‌నెస్, ఎండ్యూరెన్స్ స్పోర్ట్స్‌తో పాటు ఒక గొప్ప సామాజిక కారణం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయం,"అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా త్రిలోక్ వ్యక్తిగతంగా ?1 లక్ష నిధులను విజయవంతంగా సమీకరించారు. అలాగే భారతదేశానికి చెందిన సి 2 సి 4సి రైడర్ల బృందం కలిపి సుమారు ?12 లక్షల నిధులను సమీకరించింది. ఈ నిధులు ముంబైలోని టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో క్యాన్సర్ పరిశోధన రోగుల సంరక్షణకు వినియోగించ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ లయన్ కొత్త రామారావు, జి. అంజయ్య, సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు నీలం రెడ్డి తదితరులు త్రిలోక్‌ను అభినందించి, జపాన్ సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కాప్రా--ఈసీఐఎల్ నుంచి అంతర్జాతీయ సైకిల్ వేదిక వరకు త్రిలోక్ సాగించిన ఈ ప్రయాణం యువతకు ఫిట్‌నెస్, క్రీడలు సామాజిక సేవ పట్ల స్ఫూర్తినిచ్చే ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు."ఒక రైడర్... 1,800 కిలోమీటర్లు... ఒక గొప్ప లక్ష్యం... కోట్లాది మందికి ఆశా సందేశం."

# దళితుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నూతన ఎస్సీ విభాగం చైర్మన్లు, అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత**

**కొత్తూరు మండలానికి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పెంటనోళ్ళ ఆంజనేయులుకు నియామక పత్రం అందజేత**




**కొత్తూరు అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులు అహర్నిశలు కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ జాంగారి రవి, ఐదు మండలాల ఎస్సీ విభాగం చైర్మన్లకు నియామక పత్రాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో రైతులు, మహిళలు, యువత, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఎస్సీ విభాగం నాయకులు ప్రజలకు వివరించాలన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, దళితుల అభివృద్ధి కోసం సమష్టిగా పనిచేయాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం గౌరవ సలహాదారులుగా బాధేపల్లి సిద్ధార్థ, కరోల్ల సురేందర్, కొమ్ము కృష్ణ, కేకే కృష్ణ, ఏరోల్ల జగన్, చిన్నాంతగారి మల్లేష్, ఈరాని జంగయ్య, జనిగే జగన్, చెన్నిగారి నర్సింహులు, బోరిగె నరేందర్, పద్మరం అశోక్, చెన్నగల్ల జంగయ్య, కరోల్ల యాదయ్య, కొత్తపేట సాయిలు, జాంగారి జంగయ్యలను నియమించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్లుగా ఫరూఖ్‌నగర్ మండలానికి చిన్న చినోళ్ళ శివకుమార్ (బూర్గుల), కొత్తూరు మండలానికి పెంటనొల్ల ఆంజనేయులు (ఇన్ముల్ నర్వ), కొందుర్గ్ మండలానికి మల్లని యాదయ్య (చెరుకుపల్లి), నందిగామ మండలానికి గునుగుర్తి రాజశేఖర్ (చేగూరు), కేశంపేట్ మండలానికి గోపని భీమయ్య (కాకునూర్) నియమితులయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాంగారి రవి, మండలాల ఎస్సీ విభాగం చైర్మన్లు మాట్లాడుతూ తమకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ క్యారగారి శ్రీధర్, తాలూకా సమన్వయ కమిటీ కన్వీనర్ రఘునాయక్‌తో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫీర్జాదిగూడలో ఇష్టారాజ్య నిర్మాణాలు!

**అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాల జోరు?**

**ముడుపుల ఆరోపణలు.. పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు**





**మేడిపల్లి (ప్రజా జ్యోతి) :** బోడుప్పల్ సర్కిల్ ఫీర్జాదిగూడ పరిధిలో అనుమతులు, నిబంధనలను పట్టించుకోకుండా నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారంటూ స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ముడుపులు అందుతున్నందువల్లే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.కొంతమంది రాజకీయ నాయకులు తమకు తెలిసిన వారి నిర్మాణాలంటూ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 'ఆ నిర్మాణం మా వారికి సంబంధించినదే' అని చెప్పగానే అధికారులు వెనక్కి తగ్గుతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో 'మీకింత.. మాకింత' అన్న చందంగా వ్యవహారం సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి**

అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో జీహెచ్ఎంసీ ఆదాయానికి భారీగా గండి పడుతోందని స్థానికులు అంటున్నారు. భవన నిర్మాణ అనుమతులు, నిబంధనల ఉల్లంఘనలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొంటున్నారు.

**టౌన్‌ప్లానింగ్ విభాగం ఏం చేస్తోంది?**

అనుమతులు లేని నిర్మాణాలను కట్టడి చేయడంలో టౌన్‌ప్లానింగ్ విభాగం పూర్తిగా విఫలమైందన్న అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. నిబంధనలు ఉల్లంఘిస్తున్న నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయడం, పనులు నిలిపివేయడం, అవసరమైన చోట కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న అధికార--రాజకీయ సంబంధాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లికి చెందిన నహేద బేగంకు 2.50 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన నహేద బేగం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి అత్యవసర వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో ?2.50 లక్షల ఎల్ఓసి చెక్కును గ్రామ సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజా సేవలో భాగమని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మందికి ఆపద సమయంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్ఓసిలను, సీఎం సహాయనిధి చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కోటేష్ గౌడ్,శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ లు దండు ఇస్తారి, రమేష్ యాదవ్, ఉప సర్పంచ్ దండు శివకుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, నాయకులు మహేందర్ రెడ్డి, శివ కుమార్ గౌడ్,సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణే విద్యార్థుల విజయానికి మూలం

**డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులతోనే సాధ్యం**

**వైఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన**

**ప్రిన్స్టన్ కళాశాలలో అవగాహన సమావేశం**




**ఉప్పల్,అక్టోబర్ 6, ప్రజా జ్యోతి :** విద్యార్థులకు క్రమశిక్షణే ప్రధాన ఆయుధం అని, చదువుపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉప్పల్ డిఐ రవి కుమార్ అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ తెలంగాణ ఈగల్ పోలీస్ ఆధ్వర్యంలో రామంతాపూర్ ప్రిన్సిటన్ డిగ్రీ కాలేజీలో డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సులో మాట్లాడారు. డ్రగ్స్ మహమ్మారికి అలవాటు పడితే బంగారు జీవితం నాశనం అవుతుందన్నారు. జీవితాలను నాశనం చేసే ఒక మహమ్మారి అని దానిని అదిలోనే తుంచి వేయాలన్నారు. డ్రగ్స్ లేని సమాజం విద్యార్థులతోనే సాధ్యమని, మీ చుట్టు ప్రక్కల కాని, మీ ప్రాంతంలో కాని డ్రగ్స్ వాడినట్లు అనుమానం వస్తే 1908 నంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ మీరు ఒక గొప్ప ఆశయం పెట్టుకొని ముందుకు పోవాలని, డ్రగ్స్, ర్యాగింగ్ కు బానిసలుగా మారి జీవితాన్ని నాశనం చేసుకో వద్దన్నారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ రహిత సమాజం కోసం నేను సైతం ముందుంటానని ప్రతిజ్ఞ చేపించారు. డ్రగ్స్ వాడితే జరిగే అనర్థాలపై మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం సాయి కిరణ్, విక్రమ్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన శానిటేషన్ వర్కర్‌కు ఎమ్మెల్యే పరామర్శ



**ఉప్పల్,అక్టోబర్ 6, ప్రజా జ్యోతి :** నాచారం డివిజన్‌లో శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్న నాగారం నరసింహ అక్టోబర్ 2వ తేదీన ఉదయం విధుల్లో భాగంగా హబ్సిగూడ వద్ద రోడ్డు శుభ్రం చేస్తుండగా, అకస్మాత్తుగా వచ్చిన ఓ వాహనం ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహ రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం ఆయనను సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న నాగారం నరసింహను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నరసింహ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయను కలిసి నాగారం నరసింహ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నాగారం బాబు, ఎస్ ఎఫ్ ఏ ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్‌లో తెలంగాణ నకాష్ కళా వైభవం!

**చేర్యాల స్క్రోల్ పెయింటింగ్‌కు జాతీయ గౌరవం**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా నకాష్ కళాకారులకు సన్మానం**





**మేడిపల్లి (ప్రజా జ్యోతి)** శతాబ్దాల నాటి తెలంగాణ సంప్రదాయ కళారూపమైన చేర్యాల స్క్రోల్ పెయింటింగ్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణకు చెందిన ప్రముఖ నకాష్ కళాకారులు ధనలకోట నాగేశ్వర్, ధనలకోట సాయికిరణ్, ధనలకోట శ్రవణ్ కుమార్ రాష్ట్రపతి భవన్‌లో తెలంగాణ నకాష్ కళా వైభవాన్ని ప్రదర్శించి రాష్ట్రానికి విశిష్ట గుర్తింపు తీసుకువచ్చారు.రాష్ట్రపతి భవన్‌లో సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించిన ప్రతిష్ఠాత్మక అర్టిస్ట్ ఇన్ రెసిడెన్సీ కార్యక్రమంలో తెలంగాణ నకాష్ కళాకారులు పాల్గొన్నారు. 'వికసిత్ భారత్' ఇతివృత్తాన్ని ఆధారంగా చేసుకుని చేర్యాల చిత్రకళకు ప్రత్యేకమైన రంగులు, ఆకృతులు, కథన శైలితో పలు కళాఖండాలను రూపొందించారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, ప్రజాజీవనం, వైవిధ్యం, సాంస్కృతిక ఏకత్వాన్ని తమ కళాకృతుల్లో ఆవిష్కరించారు.

**రాష్ట్రపతి చేతుల మీదుగా ఘన సన్మానం**

అక్టోబర్ 5న రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా తెలంగాణ నకాష్ కళాకారులు సన్మానం అందుకున్నారు. రాష్ట్రపతి భవన్ వంటి అత్యున్నత జాతీయ వేదికపై చేర్యాల చిత్రకళను ప్రదర్శించి, అనంతరం రాష్ట్రపతి చేతుల మీదుగా గౌరవం అందుకోవడం నకాష్ కళా సమాజానికి విశిష్ట ఘట్టంగా నిలిచింది.ఈ గౌరవం ముగ్గురు కళాకారుల వ్యక్తిగత విజయమే కాకుండా, తరతరాలుగా చేర్యాల చిత్రకళా సంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్న నకాష్ కళాకారుల సమాజానికి దక్కిన జాతీయ గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర నకాష్ సంఘం పేర్కొంది.

**భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రపతి భవన్ వంటి జాతీయ వేదికపై తెలంగాణ నకాష్ కళాకారులకు ఇంతటి గుర్తింపు లభించడం కళా సమాజానికి గర్వకారణమని సంఘం ప్రతినిధులు తెలిపారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన చేర్యాల కళను జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నకాష్ సంఘం అధ్యక్షులు రాచర్ల కేశవరావు, అసోసియేట్ అధ్యక్షులు కె. అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొరిచెర్ల శ్రీనివాస్ రావు, శ్రీ మాతా నిమిషాంబ దేవి ఆలయ ట్రస్ట్ చైర్మన్ కామరౌతు వినోద్ కుమార్ వర్మ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో తెలంగాణ నకాష్ కళా వైభవాన్ని చాటిన ధనలకోట నాగేశ్వర్, ధనలకోట సాయికిరణ్, ధనలకోట శ్రవణ్ కుమార్‌లకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

**తెలంగాణ నకాష్ కళకు జాతీయ గౌరవం..**

చేర్యాల చిత్రకళకు కొత్త కీర్తి..

రాష్ట్రపతి భవన్‌లో నకాష్ కళాకారుల ప్రతిభకు అరుదైన గుర్తింపు!

# చందనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మిస్సింగ్

**తండ్రి ప్రతాప్ రెడ్డి చందానగర్ పోలీసులకు ఫిర్యాదు**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** నా కుమారుడు దేవులపల్లి రామకృష్ణారెడ్డి 28.09.2026 నుండి గల్లంతు కావడంపై కేసు నమోదు చేసి ఆచూకీ కనుగొనవలసినదిగా మనవి.నేను, దేవులపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, తండ్రి/ ప్రతాప్ రెడ్డి, వయసు 63 సంవత్సరాలు, వృత్తిపరంగా వ్యవసాయదారుడిని, నివాసం: నవలయపల్లి గ్రామం, చేవెళ్ల మండలం, రంగారెడ్డి జిల్లా, తమరితో మనవి చేయునది ఏమనగా నాకు ఇద్దరు కుమారులు ఉన్నారు.నా పెద్ద కుమారుడు దేవులపల్లి రామకృష్ణారెడ్డి, గా/శీ దేవులపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వయసు 34 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగి (ఏపిఆర్ పటాన్చెరు),నివాసం: ఇంటి నెంబరు. 63, పద్మాజ్ కాలనీ, చందనగర్. గత మూడు సంవత్సరాల నుండి అతను చందనగర్ లో నివసిస్తున్నాడు. తేదీ 28.09.2026 నాడు రాత్రి 9 గంటలకు మా కోడలు దివ్య లక్ష్మి నాకు ఫోన్ చేసింది. ఆమె చెప్పిన వివరాల ప్రకారం, ఉదయం 8 గంటలకు నా కుమారుడు డ్యూటీకి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి బయలుదేరాడు. కానీ ఆ తర్వాత తిరిగి ఇంటికి రాలేదు. అతని ఆఫీసు వారికి ఫోన్ చేయగా ఆ రోజు అతను డ్యూటీకి రాలేదని వారు తెలియజేశారని ఆమె నాకు చెప్పింది.వెంటనే మేము మా ఊరి నుండి చందనగర్ కు వచ్చాము. మా బంధువుల వద్ద, అతని స్నేహితుల వద్ద అంతటా వెతికాము. కానీ ఎక్కడా ఆచూకీ దొరకలేదు. నా కుమారుడి ఫోన్ నంబర్లకు కాల్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుంది. ఆ రోజు నుండి నేటి వరకు అన్ని ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో నేడు వచ్చి ఈ ఫిర్యాదు చేస్తున్నాను.నా కుమారుడి ఎత్తు 5.4 అడుగులు, రంగు తెలుపు, ముఖం గుండ్రంగా (కోలా) ఉంటుంది. తెలుగు, ఇంగ్లీష్ భాషలు మాట్లాడతాడు. అతను వెళ్లేటప్పుడు ధరించిన దుస్తులు: వైట్ షర్ట్, బ్లూ జీన్. అతని ఫోన్ నంబర్లు: 9959813100, 7075584454.అందువల్ల, ఈ విషయంలో విచారణ జరిపి నా కుమారుడి ఆచూకీ కనుగొనగలరాని మనవి. చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**13 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

**హాజరైన పిఏసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్,కర్రోళ్ల సురేందర్**





**కొత్తూరు అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నిరుపేదల ప్రయోజనాల కోసం చేపట్టిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొత్తూరు మండలం,మున్సిపాలిటీ చెందిన 13 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,పిఏసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్,మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ తో కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కొత్తూరు మండలం నుంచి 13 మంది లబ్ధిదారులు ఈ చెక్కులను అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆడపడుచుల వివాహాల కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పథకానికి సంబంధించి ప్రతిపక్షాలు కుట్రలు పని పథకం ఆగిపోయేందుకు ప్రయత్నించారని, కానీ ప్రభుత్వం అడ్డంకులను అధిగమించి ఈ పథకాన్ని కొనసాగిస్తుందని వెల్లడించారు. నిరుపేదలకు ప్రయోజనాలు చేకూర్చే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఎవరూ అడ్డుకోలేరని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,కొత్తూరు కాంగ్రెస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతల నిరసన

**ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నేతల నిరసన**

**జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం, రాజీనామా చేయాలని డిమాండ్**

**నిరసనలో పాల్గొన్న హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి**



**ఉప్పల్,అక్టోబర్ 6, ప్రజా జ్యోతి :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటు చేసుకున్న అక్రమాలు, ఓట్ల తొలగింపు, అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి , ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడకు చెందిన ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల బాబురావు, హబ్సీగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సుమన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శు లు, యూత్ కాంగ్రెస్, ఓబీసీ సెల్, మైనారిటీ సెల్, ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్, అఖిల పక్ష నాయకులు అన్ని అను బంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ ఎన్రోల్మెంట్ సన్నాహక సమావేశం





**ఉప్పల్ అక్టోబర్ 6, ప్రజా జ్యోతి :** మహబూబ్‌నగర్ – రంగారెడ్డి– హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ ఎన్రోల్మెంట్‌కు సంబంధించి ఉప్పల్ నియోజకవర్గ సన్నాహక సమావేశం మల్లాపూర్ లోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్లో ఉప్పల్ అసెంబ్లీ ఓటర్ ఎన్రోల్మెంట్ కన్వీనర్ గొనె శ్రీకాంత్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ నుంచి కన్వీనర్, ఇద్దరు కో–కన్వీనర్లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ కాటిపల్లి జనార్ధన్ రెడ్డి , రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ ముఖ్య వక్తలుగా హాజరై, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటర్ ఎన్రోల్మెంట్‌లో కార్యకర్తలు చేపట్టాల్సిన కార్యాచరణపై వివరించారు.

జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ మహేందర్ , కో–కన్వీనర్ శ్రీవాణి హాజరయ్యారు.కార్యక్రమం కన్వీనర్ గొనె శ్రీకాంత్ అధ్యక్షతన, కో–కన్వీనర్లు మల్క ప్రకాష్, గీతారాణి, రజినీకాంత్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్నికల డివిజన్ కన్వీనర్లు, కో–కన్వీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు ప్రతి కార్యకర్త బాధ్యత --- గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శైలేష్ రెడ్డి, మార్నినేని ఫణీంధర్, దప్పు దత్తసాయి కాంటెస్టెడ్ కార్పొరేటర్లు అనిత పద్మ రెడ్డి, కాసుల సురేందర్ గౌడ్, వినోద్ బిజెపి సీనియర్ నాయకులు గొనె అంజయ్య , ఎనుమల మహేష్ , గడ్డం సాయి కిరణ్, బెకిరి రవీందర్ రెడ్డి,విద్య సాగర్,నాగమణి,చిత్తారి ముదిరాజ్, వేంకటేష్, విజయ్, ముత్యం రెడ్డి, కేశవరం యాదగిరి చారి,సందీప్ యాదవ్, పాదం వేంకటేష్, కొండల్ రావు, ఉదయ్ కిరణ్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే.. మహిళలకు రక్షణ

**సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలి**

**చేవెళ్ల డిగ్రీ కళాశాలలో షీ టీమ్స్ అవగాహన**



**చేవెళ్ల, అక్టోబరు 06(ప్రజా జ్యోతి):** మహిళలు, బాలికల భద్రతతోపాటు సైబర్ నేరాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు చేవెళ్ల షీ టీమ్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై వేధింపులు, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసుల సహాయం పొందే విధానాలపై విద్యార్థులకు వివరించారు. కవిత ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత మాట్లాడుతూ... విద్యార్థులు అప్రమత్తంగా ఉండటంతోపాటు తమ హక్కులు, భద్రతా మార్గాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ముఖ్య వక్తగా హాజరైన చేవెళ్ల ఎస్ఐ రాథోడ్ మహిళల భద్రత, వేధింపుల నివారణ, అవసరమైన సమయంలో పోలీసులను సంప్రదించే విధానాలను వివరించారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన తీరు, ఫిర్యాదు చేసే విధానాన్ని వివరించారు.షీ టీమ్ సభ్యురాలు గీత సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల నైపుణ్యమే కుటుంబ ఆర్థిక బలానికి పునాది

**స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

**ఉచిత శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల అందజేత**



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మహిళలకు ఉద్యోగాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా.. తమకు ఉన్న నైపుణ్యంతో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.చైతన్యపురి డివిజన్ పరిధిలోని న్యూ దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో గత కొన్ని రోజులుగా నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ, బ్యూటీషియన్, మెహందీ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ట్రస్ట్ చైర్మన్ కమల సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

**ఒక మహిళ ఎదిగితే.. కుటుంబం ఎదుగుతుంది**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒక మహిళ చేతిలో నైపుణ్యం ఉంటే ఆ కుటుంబంలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ఒక కుటుంబం ఆర్థికంగా బలపడితే సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు.కుట్టు రంగంలో ప్రాథమిక స్థాయి నుంచి ఆధునిక నైపుణ్యాల వరకు, బ్యూటీషియన్, మెహందీ తదితర ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కోర్సుల్లో సమగ్ర శిక్షణ అందించడం ద్వారా మహిళలకు నైపుణ్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సొంతంగా ఉపాధి కల్పించుకోవాలని ఆకాంక్షించారు.

మహిళా సాధికారతకు మరిన్ని కార్యక్రమాలు

మహిళల నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులోనూ మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు అవసరమైన నైపుణ్యాలను అందించి వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, యువ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు, నర్సిరెడ్డి, రాపోలు సుధాకర్, విశ్వ ప్రేమ్, శివప్రకాష్, నాగలక్ష్మి, జయశ్రీ, శోభారాణి, ట్రైనర్లు సునీత, భానుప్రియ, శివబిందు, అర్చన, ట్రస్ట్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శిక్షణ పొందిన మహిళలు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రామంతాపూర్ డివిజన్ - సేవా సంకల్ప్ అభియాన్‌లో స్వచ్ఛభారత్‌కు శ్రీకారం

**రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో శ్రమదానం--పరిశుభ్రత (స్వచ్ఛభారత్) కార్యక్రమఓ**





**ఉప్పల్,అక్టోబర్ 6, ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవా, సమర్థ వంతమైన పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో శ్రమదానం--పరిశుభ్రత (స్వచ్ఛభారత్ ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజానాయకులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొని స్వయంగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని అన్నారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రులు, పాఠశాలలు, కాలనీలు, ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో"సేవా సంకల్ప్ అభియాన్"ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ సేవ, పరిశుభ్రత, పేదలకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి మేడ్చల్ మల్కాజ్గిరి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ , బీజేపీ నాయకులు తిండేరు హనుమంతరావు,తాళ్ల బాలకృష్ణ గౌడ్, శాగా రవి, దర్శనాల సుధాకర్, పెంటమ్ శైలేందర్, పలుగుల అంజయ్య పటేల్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎల్లా చారి, ఊర నగేష్ గుప్తా, బొడ్డుపల్లి ఆనంద్, తమ్మలి రవి, నాసు సతీష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, భరత్ నిరంజన్ గౌడ్, నరసింహ,పిసరి శంకర్, బాలరాజ్ , సురేష్, సాయినాథ్, శివ, ప్రవీణ్, హేమంత్, విశాల్, అనిల్, ముఖేష్, మహిళా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి, భోగాల అరుణ, సువర్ణ షిండే, వీణ, స్రవంతి కొండేరు, శీలం సుధా, ఉమా దేవి తదితరులు పాల్గొన్నారు.

# బస్సెక్కిన ఎమ్మెల్యే, మహిళలతో మహాలక్ష్మి పై ముచ్చట

**ఉచిత బస్సు ప్రయాణంతో కలుగుతున్న ప్రయోజనాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందిస్తున్న మహాలక్ష్మి పథకం అమలుతీరును ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న ఆయన.. బొంగ్లూర్ ఓఆర్ఆర్ వద్ద కాసేపు ఆగి, ఇబ్రహీంపట్నం నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎక్కారు. కండక్టర్ వద్ద టికెట్ తీసుకుని సాధారణ ప్రయాణికుడిలా సీట్లో కూర్చొని ప్రయాణించారు.

ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు, విద్యార్థినులతో ఎమ్మెల్యే ముచ్చటించి.. మహాలక్ష్మి పథకం ద్వారా అందుతున్న ఉచిత ప్రయాణ సౌకర్యంపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత ప్రయాణం వల్ల కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారం తగ్గిందా? రోజువారీ ప్రయాణాల్లో ఎంతమేరకు ఉపయోగపడుతోంది? వంటి అంశాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థినులకు ఎంతో మేలు..**

కళాశాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్తున్న పలువురు విద్యార్థినులు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తమకు కలుగుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో కళాశాల బస్సుల కోసం పెద్ద మొత్తంలో చెల్లించాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడం వల్ల ఆ ఖర్చు ఆదా అవుతోందని తెలిపారు. అలాగే పుట్టింటికి వెళ్లి వస్తున్న ఓ మహిళ.. ఎలాంటి చార్జీ చెల్లించకుండా ప్రయాణించే అవకాశం కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.

**మహిళల ప్రయాణ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి**

బస్సులో ప్రయాణిస్తున్న ఇతర మహిళలు, ప్రయాణికులతోనూ ఎమ్మెల్యే మాట్లాడి మహాలక్ష్మి పథకం అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం డ్రైవర్, కండక్టర్‌తో మాట్లాడి బస్సు నిర్వహణ, ప్రయాణికులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుతోందన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజూ దాదాపు 40 లక్షల మంది ఉచిత ప్రయాణం చేస్తుండగా, ఇబ్రహీంపట్నం డిపో పరిధిలోనే లక్ష మందికి పైగా మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. కాలం చెల్లిన ఆర్టీసీ బస్సుల స్థానంలో కొత్తగా ఈవీ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం తోడ్పడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మోదీ 25 ఏళ్ల ప్రజాసేవకు 'అంగన్ మిలాన్'తో నివాళి

**బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సేవా సంకల్ప అభియాన్**
**చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారంపై ఆరా తీసిన బీజేపీ నేతలు**



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):** భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాప్రతినిధిగా, నాయకుడిగా 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో 'అంగన్ మిలాన్' సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 53,56 డివిజన్ల బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్యగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డా. బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ గత పాతికేళ్లుగా నిస్వార్థ ప్రజాసేవకు అంకితమై దేశ సమగ్ర అభివృద్ధి, పేదరిక నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మోదీ సేవా స్ఫూర్తితో చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, పోషకాహార భద్రతకు ప్రాధాన్యమిస్తూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన బీజేపీ నాయకులు చిన్నారులతో కొంతసేపు ఆప్యాయంగా గడిపారు. వారి ఆరోగ్య పరిస్థితి, పౌష్టికాహార పంపిణీ, కేంద్రంలో అందుతున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవలపై కూడా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నారాయణయాదవ్, నాయకులు కొత్త రాంరెడ్డి, బాచీగల రమేష్, తుళ్ల నరసింహాగౌడ్, కరడి అనిల్, శ్రీలత, కొంతం బాల్‌రెడ్డి, శ్రీదేవి, జి. నరసింహరెడ్డి, నోముల కార్తీక్‌గౌడ్, మాదుగుల బాలకృష్ణగౌడ్, కోలన్ రవీందర్‌రెడ్డి, సురేష్ నందగిరి, గుండ కృష్ణ, కాంచనని దాస్, భరత్‌రెడ్డి, మదన్ జేవియర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సత్తిరెడ్డి కాలనీలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

**500 మీటర్ల మేర 200, 300 ఎంఎం దయా పైపులైన్ పనుల ప్రారంభం**



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి):** ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధెంకి కృష్ణారెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ జోన్, నాగోల్ సర్కిల్-52 పరిధిలోని పెద్ద అంబర్‌పేట్ డివిజన్ సత్తిరెడ్డి కాలనీలో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. కాలనీలో సుమారు 500 మీటర్ల మేర 200 ఎంఎం, 300 ఎంఎం దయా డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేస్తున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించి పనులకు సహకరించారని చెప్పారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని సిద్ధెంకి కృష్ణారెడ్డి అన్నారు. డ్రైనేజీ పైపులైన్ పనులు పూర్తయితే వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోవడం, ఇళ్ల మధ్య మురుగు ప్రవాహం వంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత కల్పిస్తామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని సిద్ధెంకి కృష్ణారెడ్డి తెలిపారు.

# అనాథ పిల్లలకు పండ్ల పంపిణీ



**ఎల్బీనగర్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్టు రవీందర్ గౌడ్ 50వ పుట్టినరోజు సందర్భంగా లాలన ఫౌండేషన్‌లోని అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంతో నిర్వహించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్, శ్రీహరి, అరుణ్ కుమార్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం పెద్దపీట వేయాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి )** 125 - గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం సమీపంలో తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సముదాయాల శంకుస్థాపన కార్యక్రమానికి రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక శాసన సభ్యులు, బిఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్ల సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇళ్ల పేరిట తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ ఇళ్ల సముదాయాలలోని లబ్ధిదారులకు ఇండ్లను కట్టించి ఇవ్వడమే కాదు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు ప్రార్థన మందిరాలకు, వైకుంఠ ధామాల కోసం స్థలాలను కేటాయించి అభివృద్ధిపరిచేలా హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్, స్థానిక మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి పరచాలి.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు మరియు అవగాహన

**షాపూర్‌నగర్‌లో పట్టభద్రులకు అవగాహన కల్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి )** హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో పట్టభద్రులకు ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడానికి అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని కూన శ్రీశైలం గౌడ్ సూచించారు...

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు..నవంబర్ 6వ తేదీ ఓటరు నమోదు చివరి తేదీగా పేర్కొంటూ, అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు... ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ మరియు స్థానిక పట్టభద్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కైసర్ నగర్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న 4 ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మంత్రులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేలా కైసర్ నగర్‌లో 480 కుటుంబాలకు గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకరమన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు అనంతరం మంత్రులతో కలిసి ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి పత్రాలను పంపిణీ చేశారు... కార్యక్రమంలో హౌసింగ్ ఎం డి గౌతం , జిల్లా కలెక్టర్ మనో చౌదరి ,కార్పొరేషన్ చైర్మన్లు అజయ్, చరణ్ కౌశిక్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి, కూన శ్రీనివాస్ గౌడ్ , ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కరుడుగట్టిన కాంగ్రెస్ నేతకు..వర్ణించిన అరుదైన గౌరవం

నందిగామ నూతన పిఎసిఎస్ చైర్మన్ గా చంద్రపాల్ రెడ్డి
కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డ వ్యక్తికి..నేడు పార్టీలో దక్కిన బహుమానం
ఎమ్మెల్యే శంకరన్నకు రుణపడి ఉంటా
నందిగామ నూతన పిఎసిఎస్ చైర్మన్ చంద్రపాల్



**కొత్తూర్ అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** కరుడుగట్టిన కాంగ్రెస్ నేతకు..నేడు వర్ణించిన అరుదైన గౌరవం..ఒక సామాన్య వ్యవసాయ కుటుంబంలో జన్మించి,కార్యకర్త స్థాయి నుండి నేడు సింగిల్ విండో చైర్మన్ స్థానాన్ని అధిరోహించే వరకు ఆయన సాగించిన ప్రయాణం ఎందరికో ఆదర్శం.దశాబ్దాల కష్టం, మొక్కవోని ధైర్యం,నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడే గుణమే ఆయనను ఈరోజు ప్రజా హృదయాలలో నిలిపాయి. క్షేత్రస్థాయిలో , సామాజిక కార్యక్రమాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి.సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న చంద్రపాల్ రెడ్డి రాజకీయాల్లోకి వస్తే బాగుంటుందని ప్రజలే బలంగా ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తూ నందిగామ ఎంపీటీసీగా ఆయన భారీ మద్దతుతో గెలుపొందారు.ఎంపీటీసీగా బాధ్యతలు చేపట్టాక ఆయన,తనదైన మార్కు పాలనతో,అభివృద్ధి పథకాలతో నందిగామ మండలాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు.

**కష్టకాలంలో వెన్నుచూపని ధైర్యం..**

గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ,చంద్రపాల్ రెడ్డి ఎన్నడూ అధైర్యపడలేదు.అప్పటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలిచారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి అత్యంత ముఖ్య అనుచరుడిగా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పార్టీకి సేవలందించారు.చంద్రపాల్ రెడ్డి పడ్డ దశాబ్దాల కష్టానికి,పార్టీ పట్ల ఆయనకున్న అచంచలమైన విధేయతకు దక్కిన ఉన్నతమైన గౌరవమే ఈ పిఎసిఎస్ చైర్మన్ పదవి. ఒక సామాన్య కార్యకర్తగా ప్రయాణాన్ని ప్రారంభించి, నేడు ఒక బాధ్యతాయుతమైన చైర్మన్ స్థానాన్ని అధిరోహించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ప్రజాసేవకుడు,రైతు బిడ్డ అయిన చంద్రపాల్ రెడ్డి ను అధిష్టానం ఈ పదవికి ఎంపిక చేయడం పట్ల గ్రామస్థులు,పార్టీ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.తన పదవికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డికి,మాజీ జెడ్పీటిసి శ్యాంసుందర్ రెడ్డికి, పార్టీ కార్యకర్తలు అందరికి రుణపడి ఉంటా అని నూతన సింగిల్ విండో చైర్మన్ చంద్రపాల్ రెడ్డి తెలియజేశారు.

# బిగ్ బిలియన్ డేస్ ప్రత్యేక ధరలను ప్రకటించిన ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్




**హైదరాబాద్ (ప్రజాజ్యోతి)** ఏఐ ప్లస్ స్మార్ట్ ఫోన్ అనేది భారతదేశంలో రూపొందించబడిన కొత్త తరం బ్రాండ్; విశ్వసనీయమైన, అధిక పనితీరు గల మొబైల్ అనుభవాలను అందిస్తుంది. ఇది భారతదేశపు మొట్టమొదటి సార్వభౌమ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ అయిన నిస్ట్ క్వాంటుమ్ ఓస్ ఆధారంగా పనిచేస్తుంది. ఈ బ్రాండ్ శుభ్రమైన డిజైన్, ఎక్కువ బ్యాటరీ జీవితం, నమ్మకమైన సాఫ్ట్‌వేర్ పనితీరుపై దృష్టి సారిస్తుంది; ఇవన్నీ వినియోగదారు అనుభవంలో రాజీ పడకుండా, ధరలను అందుబాటులో ఉంచుతూ సాధ్యమవుతాయి.
స్మార్ట్‌ఫోన్‌లను పునర్నిర్వచించడం నుండి, సంస్థ యొక్క కనెక్టెడ్ ఏకోసిస్టంలో భాగంగా ఐఓటు ఉత్పత్తులలో అగ్రగామిగా నిలవడం వరకు, నమ్మకం, లీనమయ్యే అనుభవం, అందుబాటుకు ఏఐ ప్లస్ స్మార్టీఫోన్ ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పుతోంది. గోప్యతకు ప్రాధాన్యమిచ్చే నిర్మాణంలో, సమాన అందుబాటు పట్ల నిబద్ధతలో పాతుకుపోయిన ఏఐ ప్లస్ స్మార్టీఫోన్, కేవలం సాంకేతిక వివరాలకే పరిమితం కాదు --- వినియోగదారు యాజమాన్యంలోని, భవిష్యత్తుకు సిద్ధమైన సాంకేతికతతో కూడిన భారతదేశపు తదుపరి యుగాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

# లంచం.. లంచం.. లంచం!

లంచాల వేటలో అధికారులు!
అధికారం అడ్డుపెట్టి.. అక్రమ వసూళ్లు
చేవెళ్లలో ముగ్గురు.. మొయినాబాద్‌లో ఇద్దరు.. తాజాగా జిల్లా వైద్యాధికారి
వరుస ఏసీబీ వలలతో అధికార వర్గాల్లో కలకలం





**చేవెళ్ల, అక్టోబరు 06 (ప్రజా జ్యోతి):** ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాల వ్యవహారం కలకలం రేపుతోంది. బాధ్యతాయుతమైన హోదాల్లో ఉన్న అధికారులు, సిబ్బంది వరుసగా ఏసీబీకి చిక్కుతుండటం చర్చనీయాంశమైంది. చేవెళ్లలో ముగ్గురు.. మొయినాబాద్‌లో ఇద్దరు.. తాజాగా జిల్లా వైద్యాధికారి లంచం కేసుల్లో ఏసీబీ వలలో పడటంతో అసలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఒకటి తర్వాత ఒకటి..**

ఇటీవల చేవెళ్ల సబ్ ట్రెజరీ కార్యాలయంలో సబ్ ట్రెజరీ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, అటెండర్ లంచం కేసులో ఏసీబీకి చిక్కిన ఘటన కలకలం రేపింది. ప్రజల ఆర్థిక వ్యవహారాలతో ముడిపడిన కార్యాలయంలోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం చర్చకు దారితీసింది. ఆ ఘటన మరువకముందే మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన అధికారి, సీనియర్ అసిస్టెంట్ ఏసీబీ వలలో చిక్కారు. నిర్మాణ అనుమతులు, పట్టణ ప్రణాళిక వంటి కీలక వ్యవహారాలు చూసే విభాగంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం చర్చనీయాంశమైంది.
తాజాగా జిల్లా వైద్యాధికారి లంచం కేసులో ఏసీబీకి పట్టుబడిన ఘటనతో వరుస ఘటనలు మరింత చర్చకు వచ్చాయి.

**లంచం తప్పని తెలిసినా..**

లంచం తీసుకోవడం నేరమని అధికారులకు తెలుసు. ఏసీబీ నిఘా ఉంటుందని తెలుసు. పట్టుబడితే కేసులు, అరెస్టులు, శాఖాపరమైన చర్యలు తప్పవని తెలుసు.

**అయినా.. చేతులు ఎందుకు చాస్తున్నారు?**

ప్రజల నుంచి జీతం తీసుకుంటూ.. అదే ప్రజల పని చేసేందుకు మళ్లీ డబ్బులు అడగడం ఎంతవరకు సమంజసం? పని చేయడం విధి అయినప్పుడు.. దానికి ధర నిర్ణయించే హక్కు ఎవరిచ్చారు?

**ఫైలు కదలాలంటే.. నోట్లు కావాలా?**

ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లిన సామాన్యుడి పని నిబంధనల ప్రకారం జరగాలి. కానీ 'పని కావాలంటే ఎంతో కొంత ఇవ్వాలి' అన్న భావన ప్రజల్లో ఏర్పడితే అది మొత్తం వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. మధ్యవర్తులు, సిఫారసులు, అనధికార వసూళ్లు ప్రజాసేవకు అడ్డంకులుగా మారకూడదు.

**అధికారమే పెట్టుబడిగా..**

అధికారం అంటే ప్రజలకు సేవ చేసే బాధ్యత. దాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగిస్తే ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది. ఏసీబీకి చిక్కిన వ్యక్తిపై చర్యలతోపాటు.. ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడ్డాయి? పర్యవేక్షణ ఎక్కడ విఫలమైంది? అన్నదానిపైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలి.

**ఏసీబీ భయం ఒక్కటే సరిపోదు**

లంచం తీసుకుంటూ పట్టుబడే భయం కంటే.. లంచం తీసుకోవడం తప్పనే భావన అధికారుల్లో బలపడాలి. కార్యాలయాల్లో పారదర్శక సేవలు, ఆన్‌లైన్ విధానాలు, ఫైళ్ల కదలికపై పర్యవేక్షణ, ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉంటే అవినీతికి అవకాశాలు తగ్గుతాయి.
ఒక అధికారి లంచం తీసుకుంటే నష్టం ఆ వ్యక్తికే పరిమితం కాదు. 'ప్రభుత్వ కార్యాలయానికి వెళ్తే డబ్బులు ఇవ్వాల్సిందే' అనే భావన ప్రజల్లో బలపడితే మొత్తం వ్యవస్థపైనే విశ్వాసం దెబ్బతింటుంది.

**కఠిన చర్యలే అడ్డుకట్ట..**

వరుస ఏసీబీ కేసుల నేపథ్యంలో సస్పెన్షన్‌తోనే చర్యలు ముగించకుండా.. ఆరోపణలు విచారణలో నిర్ధారణైతే నిబంధనల ప్రకారం కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లంచానికి పాల్పడితే ఉద్యోగపరంగా తీవ్ర పరిణామాలు తప్పవన్న స్పష్టమైన సందేశం వెళ్లాల్సిన అవసరం ఉంది.
అయితే చర్యలు చట్టం, శాఖా నిబంధనలకు అనుగుణంగానే ఉండాలి. వ్యక్తులపై చర్యలతోపాటు అవినీతికి అవకాశం కల్పిస్తున్న లోపాలను గుర్తించి సరిదిద్దడంపైనా అధికారులు దృష్టి పెట్టాలి.

**ప్రజల నమ్మకమే అసలు పరీక్ష**

చేవెళ్ల నుంచి మొయినాబాద్ వరకు.. తాజాగా జిల్లా స్థాయి అధికారి వరకు వెలుగుచూస్తున్న ఏసీబీ కేసులు అధికార యంత్రాంగానికి హెచ్చరికగా మారాయి. ప్రజల పనికి లంచం ధర కాకూడదు. అధికారం బాధ్యతగా మారాలి. ఏసీబీ వలలో పడిన తర్వాత స్పందించడం కాదు.. లంచం అడగాలనే ఆలోచనే రాకుండా వ్యవస్థను మార్చడమే అసలు పాలనా పరీక్ష.

# దేవునిపడకల్ లో ఫామ్ పాండ్ పనులకు శ్రీకారం



**తలకొండపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో,జలసిరి కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామంలో ఫామ్ పాండ్ పనులను మంగళవారం ప్రారంభించారు.గ్రామంలోని వార్డు సభ్యులు రాజమోని జ్యోతి లక్ష్మయ్య వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేయనున్న ఫామ్ పాండ్ పనులను గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...వర్షం నుండి వచ్చే ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు.ఫామ్ పాండ్స్ వల్ల వ్యవసాయానికి,భూగర్భ జలాల పెరుగుదలకు ఎంతో ఉపయోగమని తెలిపారు.ప్రతి రైతు ఫామ్ పాండ్ తవ్వుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజమోని మంజుల శ్రీనివాస్,రాజమోని జ్యోతి లక్ష్మయ్య,పంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్,విఓఏ బాలకిష్టయ్య,మేటీ శ్రీను,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నజీయర్ స్వామీజీని కలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఈ నెల 12న ఖమ్మంలో శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్ర శంకుస్థాపన కార్యక్రమానికి రావాలని స్వామి వారికి ఆహ్వానం





**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో త్రిదండి చిన్న జీయర్ స్వామీజీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామీజీకి పాదాభివందనం చేసిన మంత్రి, ఆయన దివ్యాశీస్సులు అందుకున్నారు. ఈ నెల 12వ తేదీన ఖమ్మం పట్టణంలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీ వెంకటేశ్వర దివ్యక్షేత్రం శంకుస్థాపన మరియు భూమిపూజ కార్యక్రమానికి రావాల్సిందిగా స్వామీజీని మంత్రి తుమ్మల ఆహ్వానించారు. ఈ వేడుకలు పరమపూజ్య శ్రీ చిన్న జీయర్ స్వామీజీ అమృత హస్తాల మీదుగా అత్యంత వైభవంగా జరగనున్నాయని తెలిపారు.
ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులందరూ విశేష సంఖ్యలో హాజరై, స్వామీజీ దివ్యాశీస్సులతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

# కేంద్ర ఎన్నికల సంఘం సీఈఓ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

ఎస్ఐఆర్ పేరుతో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి
ఇండియా కూటమి అఖిలపక్ష నాయకులు
ఇండియా కూటమి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి, వినతి
పాల్గొన్న ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, సిపిఎం నాయకులు





**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** కేంద్ర ఎన్నికల సంఘం సీఈఓ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఇండియా కూటమి అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు.
ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకపక్ష ధోరణికి నిరసనగా, ఎస్ఐఆర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా ఇండియా కూటమి, ఏఐసీసీ పిలుపు మేరకు... టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరియు అఖిల పక్షం (ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల) ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ నిరసన మార్చ్, ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, మల్రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి బోడసామిల్ నిరసన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి ఇండియా కూటమి పక్షాన అందరం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత ఉండాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించబడాలి. ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం ఎన్నికల కమిషన్ బాధ్యత అని అన్నారు.ఎన్నికల కమిషన్ గ్యానేష్ కుమార్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టు విని బీజేపీ వారి కోసం అర్హులైన వారి ఓట్లు తీసివేస్తున్నారని, ముఖ్యంగా ఫార్మ్ 6 చాలా లోపాలు ఉన్నాయని ఫార్మ్ 7 వారి స్వలాభం కోసం వాడుతున్నారని ఎస్ఐఆర్ లో అవకతవకలకు పాల్పడిన గ్యానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలనీ ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అయన కోరారు.సీఈసి జ్ఞానేశ్ కుమార్ అనుసరిస్తున్న ఏకపక్ష విధానాలను తీవ్రంగా ఖండిస్తూ ఇండియా కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఇంచార్జీ భీమ్ భరత్, శేరిలింగంపల్లి ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, కాంగ్రెస్ ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామం కర్కాస్ తండా వాస్తవ్యులు సబావట్ రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.4వేల రుపాయలు ఆర్థిక సహాయం అందించారు.అలాగే మాజీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి రూ.3000 ఆర్థిక సహాయం అందించారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేందర్,సంతోష్,అజయ్,హనుమంతు,దేవు తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి డిమాండ్**





**తలకొండపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ పై ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్లు అన్నారు.ఏఐసీసీ, ఇండియా కూటమి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.డీసీసీ అధ్యక్షులు పారిజాత నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో కాంగ్రెస్,సీపీఎం, సీపీఐ, జనసమితి నాయకులు భారీగా పాల్గొన్నారు.ఎమ్మెల్యేతో పాటు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ... సీఈసీ జ్ఞానేష్ కుమార్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు వ్యవహరిస్తూ అర్హులైన ఓటర్ల ఓట్లను తొలగిస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని,నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ పక్షపాతంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ముఖ్యంగా కొత్త ఓటర్ల నమోదుకు ఉపయోగించే ఫామ్-6లో చాలా లోపాలు ఉన్నాయని, అభ్యంతరాలకు సంబంధించిన ఫామ్-7ను బీజేపీ తన స్వలాభం కోసం వాడుకుంటోందని ఆరోపించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో అవకతవకలకు పాల్పడిన జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధ సంస్థగా స్వతంత్రంగా పనిచేయాలని,ఏ ఒక్క పార్టీకి కొమ్ముకాయకూడదని అన్నారు.ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తామని,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని ప్రజాస్వామ్యవాద పార్టీలను కలుపుకొని ఓటర్ల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.కేంద్రంలో బీజేపీ ఓట్లను తొలగించి లబ్ధి పొందాలని చూస్తోందని,దీనిని కాంగ్రెస్ సహించదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్,డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్,డీసీసీ ప్రధాన కార్యదర్శులు చేగూరు వెంకటేష్,జిల్లా నాయకులు బిచ్చ నాయక్,ఆమనగల్ మండల పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు అవ్వారి శివలింగం, కౌన్సిలర్లు అనిత శ్రీనివాస్ రెడ్డి,అనిత విజయ్,నాయకులు శ్రీశైలం, నరసింహారెడ్డి,రేణు రెడ్డి,మహేష్,సీత పెద్దయ్య,రాజేందర్,శివ గౌడ్,గోవర్ధన్, సురేష్,జగన్ గౌడ్, రఘుపతి,చంద్రు నాయక్,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య, మౌలిక వసతుల కల్పనకు కృషి:

**ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** రామాయంపేటలో కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలల సందర్శన రామాయంపేట, మెదక్ జిల్లా తెలంగాణ శాసనమండలి బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య రామాయంపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల,మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమై, వారి విద్యాభ్యాసం,పాఠశాలల్లో అందుతున్న విద్యాబోధన, ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే పాఠశాలల్లోని మౌలిక వసతులు, విద్యా సదుపాయాలు,తాగునీరు, పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఎమ్మెల్సీ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు,అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మల్క కొమరయ్య పేర్కొన్నారు.పాఠశాలల్లో తన దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం,సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.విద్యార్థులు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్-టీచింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య తెలిపారు.

# కాలనీలలో రోడ్లను ఆక్రమించి నిర్మించిన ర్యాంపులు కూల్చివేయాలి

**నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి**

**వన్ డే -- వన్ వార్డ్ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి పర్యటన**

**బృందావన్ కాలనీలో పౌర సమస్యలపై సమీక్ష**

**- సమస్యలు విని, పరిష్కారానికి హామీ**



**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** కాలనీలలో రోడ్లను ఆక్రమించి నిర్మించిన ర్యాంపులు కూల్చివేయాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వన్ డే -- వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా నార్సింగి సర్కిల్-45 డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి మంగళవారం కోకపెట్ వార్డు నం.125 బృందావన్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి పౌర సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో ప్రధానంగా సుమారు 0.5 కి.మీ. మేర పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను చేపట్టాల్సిన అవసరాన్ని పరిశీలించారు. వాహనదారుల భద్రత దృష్ట్యా వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని పరిశీలించారు. పనిచేయని, తగిన వెలుతురు ఇవ్వని దీపాల ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. వీధి కుక్కల సమస్యఅవసరమైన చర్యలు చేపట్టాలని శానిటేషన్/వెటర్నరీ విభాగానికి సూచించారు.రోడ్లను ఆక్రమించి నిర్మించిన ర్యాంపులు, పారపేట్ వాల్స్, ఇతర కట్టడాలను తొలగించాలని సూచించారు. మెరుగైన వెలుతురు, భద్రత కోసం అవసరమైన ప్రాంతాల్లో సింగిల్ ఆర్మ్ స్ట్రీట్ లైట్ పోల్స్ ఏర్పాటు చేయాల్సిన అంశాన్ని పరిశీలించారు.స్థానికులు తెలియజేసిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, సాంకేతికంగా సాధ్యమైన మేరకు, అందుబాటులో ఉన్న వనరుల ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. గుర్తించిన ప్రాంతాలను సంబంధిత ఇంజినీరింగ్, శానిటేషన్, ఇతర ఫీల్డ్ సిబ్బంది వెంటనే పరిశీలించి అంచనా వేసి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, డీఈ కార్తీక్, ఎస్ డబ్ల్యూ ఏం. డీఈ అన్వేష్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ సుష్మ, బిల్ కలెక్టర్ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, వర్క్ ఇన్స్పెక్టర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసన

**బీఆర్ఎస్ నేత క్రిశాంక్ కు మద్దతుగా సికింద్రాబాద్ కోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 6(ప్రజా జ్యోతి )** బీఆర్ఎస్ నేత క్రిశాంక్ పై అక్రమ కేసులు పెట్టి, అరెస్టు చేసి జైలుకు పంపాలని కుట్ర చేస్తూ, కక్షపూరితంగా వేధింపులకు గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ నాయకులు సికింద్రాబాద్ కోర్టుకు చేరుకుని సంఘీభావం తెలిపారు.బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కోర్టుకు చేరుకుని క్రిశాంక్ కు మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలనే దురుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులను జైలుకు పంపాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. క్రిశాంక్ కు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జరిగిన సంస్కరణ ఉత్సవం-2026 లో..పత్తి రైతులు జౌళి పరిశ్రమ

**చేపట్టిన కీలక సంస్కరణలను ప్రదర్శించిన జౌళి మంత్రిత్వశాఖ**






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ, తన ప్రభుత్వ రంగ సంస్థ అయిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సీసీఐ) ద్వారా తెలంగాణలోని హైదరాబాద్‌లో 'సంస్కరణల ఉత్సవం-2026' కింద ఒక ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించింది. పత్తి రైతుల సాధికారత, జౌళి పరిశ్రమ బలోపేతం, పత్తి వాల్యూ చెయిన్ అంతటా సామర్థ్యం, పారదర్శకత, వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన కీలక సంస్కరణలను ఈ కార్యక్రమంలో ప్రముఖంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ ఉత్పత్తి విభాగం కమిషనర్ (ఏపీసీ), వ్యవసాయ,సహకార శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సీసీఐ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తా... తెలంగాణ ప్రభుత్వ సహకార శాఖ ప్రత్యేక కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్, మార్కెటింగ్ డైరెక్టర్ (ఎఫ్ఏసీ) రాహుల్ రాజ్ పి.ఎస్... సిల్క్‌మార్క్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సీఈవో, సంయుక్త కార్యదర్శి (టెక్నికల్) డాక్టర్ నరేష్ బాబు ఎన్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన విభాగం సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ, సీసీఐ, తెలంగాణ ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు పత్తి రైతులు,పరిశ్రమ ప్రతినిధులు, ఇతర లబ్ధిదారులూ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమ ముఖ్య అతిథి, తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ ఉత్పత్తుల విభాగం కమిషనర్ (ఏపీసీ), వ్యవసాయ,సహకార శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ ప్రసంగిస్తూ... రవాణా, పత్తి, జౌళి రంగాల బలోపేతం కోసం ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ విభాగాలు, పరిశ్రమల ప్రతినిధులు, రైతులు కలిసికట్టుగా, పూర్తి సమన్వయంతో పనిచేయడం చాలా అవసరమని స్పష్టం చేశారు. సాంప్రదాయిక పద్ధతులతో పోలిస్తే హై-డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (హెచ్‌డీపీఎస్) వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన అభినందించారు. ఈ ఆధునిక పద్ధతిని తెలంగాణ వ్యాప్తంగా రైతులు అవలంబించేలా చేయడానికి ఉమ్మడి ప్రయత్నాలు, సరైన విధానపరమైన చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. పత్తి, పట్టు రంగాల భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకురావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ మార్పులు, ఉత్పాదకత పెంపు, కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు, నాణ్యత మెరుగుదల,వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మరింత పెంచడం వంటి కీలక అంశాలపై అనుభవాలను పంచుకోవడానికి ఈ ఉమ్మడి వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని సురేంద్ర మోహన్ కొనియాడారు.సీసీఐ సంస్థ సీఎండీ లలిత్ కుమార్ గుప్తా మాట్లాడుతూ... పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడటంలో సంస్థ సాగించిన ప్రయాణాన్ని... పారదర్శకత,సాంకేతికత, రైతు సంక్షేమమే ధ్యేయంగా మారుతున్న సంస్థ విధానాన్ని ప్రముఖంగా వివరించారు.రైతులతో అనుసంధానాన్ని పెంచడం,పారదర్శకతను తీసుకురావడం, పనితీరును మెరుగుపరచడం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని,పత్తి వాల్యూ చెయిన్ అంతటా పోటీతత్వాన్నీ పెంపొందించడం కోసం సీసీఐ చేపట్టిన కీలక సంస్కరణలను లలిత్ కుమార్ వివరించారు.ప్రభుత్వ ప్రధాన సంస్కరణలను వివరించే కొన్ని లఘు చిత్రాలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. వీటిలో పత్తి రైతులతో డిజిటల్ అనుసంధానాన్ని సులభతరం చేస్తూ పత్తి కొనుగోళ్లకు సంబంధించిన సమాచారాన్ని అందించే కపాస్ కిసాన్ యాప్ దేశంలో పత్తి దిగుబడిని, నాణ్యతను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్న పత్తి ఉత్పాదకత మిషన్ -- కపాస్ క్రాంతి'... జౌళి పరిశ్రమకు ముడిసరుకు సులభంగా లభించేలా పత్తిపై ఉన్న నాణ్యత నియంత్రణ ఉత్తర్వులను (క్యూసీవోలను) తొలగించడం... పత్తి బేళ్లు-గింజల బిల్లింగ్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసి పనితీరును వేగవంతం చేసే 'కాట్‌బిజ్' వంటి వినూత్న డిజిటల్ వ్యవస్థల ప్రదర్శనలు వీటిలో భాగంగా ఉన్నాయి.పత్తి రైతులు తమ అనుభవాలను పంచుకునే ప్రత్యేక సమావేశం ద్వారా... క్షేత్రస్థాయిలో పత్తి సాగు, దిగుబడి, పత్తి రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల నిర్ణయాల వల్ల చేకూరిన ప్రయోజనాలను గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం రైతులకు లభించింది.అకోలాకు చెందిన ఒక ప్రగతిశీల రైతు హై-డెన్సిటీ ప్లాంటింగ్ సిస్టమ్ (హెచ్‌డీపీఎస్)తో తన అనుభవాన్ని పంచుకున్నారు. ఆ జిల్లాలో మొదట్లో కేవలం 5,000 హెక్టార్లలో మాత్రమే ఈ సాగు విధానాన్ని అనుసరించగా... ఇప్పుడు అది సుమారు 30,000 హెక్టార్లకు విస్తరించింది. దీనివల్ల ఎకరాకు పత్తి దిగుబడి 12 క్వింటాళ్ల నుంచి ఏకంగా 18 క్వింటాళ్లకు పెరిగే అవకాశం ఉంది అని ఆ రైతు తెలిపారు. సాంప్ర...

# హైతాబాద్ వీడీసీ కి నూతన కార్యవర్గం

**గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**



**షాబాద్, అక్టోబర్ 6 ( ప్రజాజ్యోతి ):** గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామంలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా షాబాద్ మండలం హైతాబాద్ గ్రామ వీడీసీ (విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ)కి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.అధ్యక్షుడిగా పెద్దజంగని రాఘవేందర్, ఉపాధ్యక్షుడిగా తెరువటి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా కావలి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా కావలి సురేష్, ట్రెజరర్‌గా గౌస్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొనే సమస్యలను సమిష్టిగా పరిష్కరించడంతో పాటు ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలు, గ్రామ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

"గ్రామ ఐక్యతే బలం.. గ్రామాభివృద్ధే లక్ష్యం" అనే నినాదంతో ముందుకు సాగుతామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రాజశేఖర్



**నందిగామ, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా రాజశేఖర్ ను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం దళిత వర్గాల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# చౌడాపూర్ మండలనికి 108 అంబులెన్స్ కరువు

**అత్యవసర వైద్యం కోసం అర్ధరాత్రి గంటల తరబడి ఎదురుచూపులు.. ప్రాణాలపైకి తెస్తున్న ఆలస్యం**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 06 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రానికి ప్రత్యేకంగా 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో రాత్రి వేళల్లో మండల ప్రజలు అత్యవసర వైద్య సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండల పరిధిలోని గ్రామాల్లో ఎవరైనా రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితుల్లో 108కు ఫోన్ చేస్తే పక్క మండలాల నుంచి అంబులెన్స్ వచ్చే వరకు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.చౌడాపూర్ మండలానికి దూరంగా ఉన్న దోమ,కుల్కచర్ల,మిడ్జిల్,రాజాపూర్ తదితర మండలాల నుంచి అంబులెన్స్‌లు రావాల్సి వస్తుండటంతో,రాత్రివేళ అత్యవసర సమయంలో విలువైన సమయం వృథా అవుతోంది.రవాణా సౌకర్యాలు తగ్గిపోవడం,చీకటి కారణంగా గ్రామీణ రహదారుల్లో ప్రయాణం ఆలస్యం కావడంతో ప్రమాదాల్లో గాయపడిన వారు,గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు,తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు,గర్భిణీ స్త్రీలు సకాలంలో వైద్యం అందక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.అత్యవసర సమయంలో నిమిషాలు కూడా ఎంతో కీలకమైనప్పటికీ,రాత్రి వేళల్లో చౌడాపూర్‌కు ప్రత్యేకంగా 108 అంబులెన్స్ లేకపోవడం వల్ల రోగుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంబులెన్స్ కోసం ఎదురుచూస్తూ కుటుంబ సభ్యులు రాత్రంతా ఆందోళనకు గురవుతున్నారని చెబుతున్నారు.చౌడాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో లేకపోయినా,కనీసం ప్రత్యేకంగా 108 అంబులెన్స్‌ను కేటాయించి రాత్రివేళల్లోనూ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని



ప్రజలు అధికారులను ,ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చౌడాపూర్ మండలానికి 108 అంబులెన్స్ మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో వికారాబాద్ సురక్ష మిత్ర కార్యక్రమంలో భాగంగా ఉమెన్, చైల్డ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం

**దోమ అక్టోబర్ 06 ( ప్రజాజ్యోతి ) :** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "వికారాబాద్ సురక్ష మిత్ర" కార్యక్రమంలో భాగంగా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలు, బాలల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలను ఉద్దేశించి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..మహిళలు మరియు బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మహిళలు, బాలికలు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాలికలకు గుడ్ టచ్– బ్యాడ్ టచ్ మధ్య తేడాను చిన్న వయస్సు నుంచే తెలియజేయాలని, అనుమానాస్పదమైన లేదా అసౌకర్యంగా అనిపించే ప్రవర్తనను వెంటనే నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని చెప్పారు. షీ టీమ్స్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు మరియు బాలికలను వేధించడం, ఈవ్‌టీజింగ్ చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు.ప్రస్తుత కాలంలో విద్యార్థులు, యువత సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగిస్తున్న నేపథ్యంలో సోషల్ మీడియాను





బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు, ఓటిపి లు, బ్యాంకింగ్ వివరాలు, లొకేషన్ వంటి సున్నితమైన సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని చెప్పారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు ప్రతి ఒక్కరూ "సైబర్ హైజెనీ" పాటించాలని సూచించారు.
విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమాజంలో ప్రతి ఒక్కరికీ అనేక అవకాశాలు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. మహిళలు, బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, తమ భద్రత విషయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాలలపై ఏదైనా వేధింపులు, బాల కార్మికత్వం, బాల్య వివాహం లేదా ఇతర సమస్యలు గుర్తించినప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలకు మహిళలు, బాలల భద్రత, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు,దోమ మండల అధికారులు షీ టీమ్స్ సిబ్బంది,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్‌బుక్ ప్రకటనతో సైబర్ వల

**క్రెడిట్ కార్డు ఇప్పిస్తామంటూ రైతుకు టోకరా**
**బ్యాంకు వివరాలు తీసుకుని రూ.1.24 లక్షలు కాజేసిన కేటుగాళ్లు**
**1930కు ఫిర్యాదు.. కేసు నమోదు**

**చేవెళ్ల, అక్టోబరు 6 (ప్రజా జ్యోతి):** ఫేస్‌బుక్‌లో వచ్చిన క్రెడిట్ కార్డు ప్రకటనను నమ్మిన ఓ రైతు సైబర్ కేటుగాళ్ల చేతిలో మోసపోయాడు. క్రెడిట్ కార్డు ఇప్పిస్తామంటూ ఫోన్ చేసి బ్యాంకు, కార్డుకు సంబంధించిన వివరాలు తీసుకున్న మోసగాళ్లు.. కొద్దిసేపటికే అతడి ఖాతాల నుంచి రూ.1,24,340 కాజేశారు. ఈ ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో జరిగింది. ముడిమ్యాలకు చెందిన రైతు శేరి రాజు (51) ఈ నెల 2న ఫేస్‌బుక్ చూస్తుండగా ఐసీఐసీఐ బ్యాంకు రూపే క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చంటూ ప్రకటన కనిపించింది. దీంతో దరఖాస్తు చేసుకునేందుకు అందులోని సూచనపై నొక్కాడు. వెంటనే 7003139644, 6291594850 నంబర్ల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. క్రెడిట్ కార్డు ఇప్పిస్తామని నమ్మించి బ్యాంకు, కార్డుకు సంబంధించిన వివరాలు అడిగారు. వారి మాటలు నమ్మిన రాజు వివరాలు చెప్పాడు.

**కాసేపటికే ఖాతా ఖాళీ**

వివరాలు చెప్పిన కొద్దిసేపటికే రాజు ఖాతాల నుంచి డబ్బులు మాయమయ్యాయి. ఐసీఐసీఐ బ్యాంకు ఖాతా నుంచి రూ.49,670 చొప్పున రెండుసార్లు.. మొత్తం రూ.99,340, యస్ బ్యాంకు ఖాతా నుంచి రూ.25 వేలు అక్రమంగా తీసుకున్నారు. దీంతో మొత్తం రూ.1,24,340 పోయింది.మోసపోయినట్లు గుర్తించిన రాజు వెంటనే సైబర్ నేరాల సహాయ నంబరు 1930కు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదుకు అంగీకార సంఖ్య 33710260051673 ఇచ్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చేవెళ్ల పోలీసులు నేర సంఖ్య 683/2026, భారతీయ న్యాయ సంహితలోని 318(4) సెక్షన్, సమాచార సాంకేతిక చట్టంలోని 66(డి) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**పోలీసులు సూచనలు**

సామాజిక మాధ్యమాల్లో వచ్చే క్రెడిట్ కార్డు, రుణం, బహుమతులకు సంబంధించిన ప్రకటనలను నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలు ఇవ్వొద్దని పోలీసులు సూచించారు. బ్యాంకు పేరుతో ఎవరైనా ఫోన్ చేసినా ఒకసారి ఉపయోగించే సంకేత సంఖ్య, రహస్య సంఖ్య, కార్డు వెనుక ఉన్న భద్రతా సంఖ్య, కార్డు సంఖ్య, అంతర్జాల బ్యాంకింగ్ వివరాలు చెప్పొద్దని హెచ్చరించారు. అనుమానాస్పద అనుసంధానాలపై నొక్కవద్దని, సైబర్ మోసం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు కోరారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మల్‌రెడ్డి రంగారెడ్డి...

**ఉచిత బస్సు ప్రయాణం తీరును పరిశీలించిన ఎమ్మెల్యే...**
**బొంగ్లూర్ ఓఆర్ఆర్ నుంచి ఇంజాపూర్ దాకా ప్రయాణం...**

**.ఆదిభట్ల అక్టోబర్ 6 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహిళా ప్రయాణికులతో మాట్లాడి... ఉచిత బస్సు ప్రయాణం అమలుతీరును తెలుసుకున్నారు. రంగారెడ్డి కలెక్టరేట్‌కు ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన... తిరిగి వెళ్లే క్రమంలో బొంగ్లూర్ ఓఆర్ఆర్ వద్ద కాసేపు ఆగారు. ఇదేసమయంలో ఇబ్రహీంపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఆపిన ఆయన.... బస్సెక్కి కండక్టర్ వద్ద టికెట్ తీసుకున్నారు. సీట్లో కూర్చొని ప్రయాణించిన ఎమ్మెల్యే... బస్సులో వెళ్తున్న విద్యార్థినులు, మహిళలతో మాట్లాడారు. ఉచిత టికెట్ ప్రయాణం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మితో 45 వేల వరకు ఆదా; విద్యార్థినులు..
కళాశాల నుంచి తిరిగి వెళ్తున్న పలువురు విద్యార్థినులు ఎమ్మెల్యేకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా చేకూరుతున్న ప్రయోజనాలను వివరించారు. గతంలో కళాశాల బస్సులో వెళితే తమకు యాభై వేల దాకా చెల్లించేవారమని.... ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీలోనే ప్రయాణం చేస్తున్నట్లు చెప్పారు. పుట్టింటి నుంచి వస్తున్న ఓ మహిళ.... రూపాయి చెల్లించకుండా తన అమ్మానాన్నల వద్దకు వెళ్లి వస్తున్నట్లు



వివరించారు. ఇలా... మరికొందరు ప్రయాణికులు సైతం ఉచిత ప్రయాణంతో కలుగుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యేతో పంచుకుని... ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. డ్రైవర్, కండక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే.... పరిస్థితిని ఆరా తీశారు. సిబ్బంది తన దృష్టికి తీసుకువచ్చిన పలుసమస్యలను పరిశీలిస్తామని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో మహాలక్ష్మి పథకం....రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం తెచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో రోజూ దాదాపు నలభై లక్షల మంది ఉచిత ప్రయాణం చేస్తుంటే.... ఇబ్రహీంపట్నం డిపో పరిధిలోనే లక్ష మందికి పైగా ఉచితంగా ప్రయాణం చేస్తున్నట్లు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో ఈవీలు తీసుకువస్తున్నట్లు చెప్పారు. అలాగే, కేసీఆర్ ప్రభుత్వం ఆర్టీసీని నాశనం చేస్తే... యూనియన్ల పునరుద్ధరణ, గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి తో పాటు నాయకులు ఈసి శేఖర్ మామ, ముత్యాల రాజశేఖర్ రావు, రాచర్ల వెంకటేశ్వర్లు, కాకుమాను సునీల్, ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ తదితరులు బస్సులో ప్రయాణించారు.

# ప్రజా ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయొద్దు

**పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరుద్దాం**
**పలువార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే**





**తాండూరు అక్టోబర్ 6 ప్రజా జ్యోతి :-** ప్రజా ఆరోగ్యం పై ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
తాండూరు పురపాలక సంఘం పరిధిలో గల 26, 27, 33, 34,35,36 వార్డుల్లో స్వచ్ తాండూరులో భాగంగా స్పెషల్ డ్రైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులతో పాటు చైర్పర్సన్, కౌన్సిలర్లతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య ఎలా ఉంది అనే దానిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణ,రోడ్లు,దోమల నివారణ కోసం చేపట్టే చర్యలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు ప్రజలతో మాట్లాడుతూ స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. అవసరమైన వార్డుల్లో పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుపరచడం కోసం నూతనంగా డ్రైనేజీ కాలువలు నిర్మించాలని చెప్పారు.అదేవిదంగా ప్రజా ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయకుండా దోమల నివారణకు నిరంతరం ఫాగింగ్ యంత్రాలతో మందులు పిచ్చికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఆయా వార్డుల్లో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. చిన్న పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం తో పాటు నిత్యం అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు."స్వచ్ తాండూరు స్పెషల్ డ్రైవ్"లో చేపడుతున్న పారిశుద్ధ్య పనులు కేవలం ప్రత్యేక కార్యక్రమాలకే పరిమితం కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, కమిషనర్ రాకేష్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్,ఆయా వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు కేసు నమోదు





**యాలాల్ అక్టోబర్ 6 ప్రజా జ్యోతి** గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన సంఘటన యాలాల మండలం బండ మీది పల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీస్ తెలిపిన వివరాల తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని బండమీది పల్లి గ్రామ శివారులో దత్తు రామకృష్ణ పొలంలో దత్తు రామకృష్ణ, తిరుమలేష్, నారాయణ, ఉద్దరి నరసింహులు, విస్లావత్ గోప్యా నాయక్, కావలి పకీరప్ప, దత్తు నర్సింలు, బోగారం శ్రీనివాస్, రాళ్లపేట రాములు అనే వ్యక్తులు రాత్రి సమయంలో రామకృష్ణ పొలంలో అందరూ కలిసి పూజలు నిర్వహించి గుప్తనిధుల కోసం త్రవ్వకాలు జరిపినట్లుగా సమాచారం రాగా కేసు నమోదు చేసుకొని చేపట్టినట్లు ఎస్ హెచ్ ఓ విఠల్ రెడ్డి తెలిపారు.

# ధర్మసాగర్‌లో బాలిక అదృశ్యం

**చేవెళ్ల, అక్టోబరు 6 (ప్రజా జ్యోతి):** ధర్మసాగర్‌లో 14 ఏళ్ల బాలిక అదృశ్యమైన ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామంలో అద్దెకు ఉంటున్న షాజహాన్ ఖాతూన్ ఈ నెల 5న సాయంత్రం సామాన్లను శంకర్‌పల్లికి తరలించారు. కొన్ని సామాన్లు గదిలోనే ఉండిపోవడంతో వాటిని చూసుకునేందుకు తన భర్త సోదరి సబ్రా ఖాతూన్ (14)ను అక్కడే ఉంచి వెళ్లారు. మరుసటి రోజు ఉదయం తిరిగి వచ్చేసరికి బాలిక కనిపించలేదు. బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. బాలిక గతంలో ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతుండేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. సబ్రా ఖాతూన్ వయసు 14 ఏళ్లు, ఎత్తు 4.2 అడుగులు,



గోధుమ రంగు, హిందీ మాట్లాడగలదు. ఈ ఘటనపై నేర సంఖ్య 684/2026, భారతీయ న్యాయ సంహిత 137(2) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు చేవెళ్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జ్ డిహెచ్ఎంఓ గా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి నియామకం



**తలకొండపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డిహెచ్ఎంఓగా డాక్టర్ కె.కళ్యాణ్ చక్రవర్తిని ఇన్‌ఛార్జ్‌గా నియమిస్తూ ప్రజారోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రజారోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి.రవీందర్ నాయక్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం జిల్లా టీబీ నియంత్రణ అధికారి (డిటిబిసిఓ)గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు డిహెచ్ఎంఓగా పూర్తి బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు.ఆయన వెంటనే బాధ్యతలు స్వీకరించాలని,సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్తర్వుల ప్రతులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్,జిల్లా ట్రెజరీ అధికారికి పంపించారు.

# అసైన్డ్ భూములు పేద ప్రజలకే చెందాలి

ప్రైవేటు పాఠశాల పల్లవి స్కూల్ యాజమాన్యంపై ఫిర్యాదు

పరీక్షల సమయంలో క్రికెట్ ఆటతో విద్యార్థులకు ఇబ్బందులు

**మొయినాబాద్:అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగిస్తున్న ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు అందింది. గండిపేట కూడలి సమీపంలోని హిమాయత్‌నగర్ రెవెన్యూ పరిధిలో పల్లవి ప్రైవేటు పాఠశాల కొనసాగుతోంది. పాఠశాల ఆవరణలోనే క్రికెట్ మైదానం ఏర్పాటు చేసి, ఆటలు నిర్వహిస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు కొనసాగుతున్న సమయంలోనే క్రికెట్ ఆడేందుకు పలువురు ఆటగాళ్లు మైదానానికి వస్తున్నారని తెలిపారు. ఆట సమయంలో ఆటగాళ్ల కేరింతలు, పెద్ద శబ్దాల కారణంగా విద్యార్థులు పరీక్షలు రాయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.




విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షలు పూర్తయ్యే వరకు మైదానంలో క్రికెట్ ఆటలను నిలిపివేయాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రికెట్ మైదానం ప్రభుత్వ భూమికి సంబంధించినదా? అసైన్డ్ భూమి ఏమైనా ఉందా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములు ఉంటే వాటిని పేద ప్రజల ప్రయోజనాలకు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహణ లేదా భూమి వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు పోలీసులను కోరారు. ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మొయినాబాద్ సీఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు.

# పిఆర్సీ ప్రకటించి వెంటనే అమలు చేయాలి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

రద్దు చేసి ఌూా అమలు చేయాలి -- +ూ 25 సవరించాలి

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలి

సమ్మె కాలపు వేతనాలు, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**తూప్రాన్, అక్టోబర్ 6, 2026:**ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య డిమాండ్ చేశారు.మంగళవారం తూప్రాన్ మండల కేంద్రంలోని తపస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (ఌూా)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఌూా)ను అమలు చేయాలని కోరారు.అలాగే +ూ 25ను సవరించాలని, +ూ 190ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను కూడా తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు కేవలం ఉద్యోగ సంబంధిత అంశాలు మాత్రమే కాదని, అవి విద్యా వ్యవస్థ నాణ్యతతో నేరుగా ముడిపడి ఉన్నాయని మల్క కొమురయ్య అన్నారు. ఉపాధ్యాయులకు న్యాయం జరిగినప్పుడే వారు మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దగలరని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని, సంబంధిత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని ఆయన తెలిపారు.





ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం, ప్రధాన కార్యదర్శి జాల సిద్ధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి రేఖా సుజాత, అర్చన, తూప్రాన్ మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా బాధ్యులు రాజు, మార్గం రాజు, తిరుణగారి నర్సింహులు, వాసు, రాములు, నరేందర్, శివంపేట్ మండల ప్రధాన కార్యదర్శి జెట్టి మల్లేశం, చేగుంట మండల అధ్యక్షులు రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో హౌసింగ్ ఏఈ లేక ఇందిరమ్మ ఇళ్లకు బ్రేక్

తలకొండపల్లి,అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో తలకొండపల్లి మండలంలో అధికారుల కొరత తీవ్ర ప్రభావం చూపుతోంది.మండలానికి కీలకమైన హౌసింగ్ సహాయ ఇంజనీర్ (ఏఈ) లేకపోవడంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారుల పనులతో పాటు,రెండో విడతకు ఎంపిక చేయాల్సిన ఇళ్ల గుర్తింపు ప్రక్రియ కూడా ముందుకు సాగడం లేదని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో తలకొండపల్లి మండల హౌసింగ్ ఏఈ గా విధులు నిర్వహిస్తున్న చక్రి గత 15 రోజుల క్రితం షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలానికి బదిలీ అయ్యారు.అయితే ఆయన స్థానంలో ఇప్పటివరకు కొత్త అధికారిని నియమించకపోవడంతో మండల హౌసింగ్ శాఖలో పనులు నిలిచిపోయే పరిస్థితి నెలకొంది.ఒక అధికారిని బదిలీ చేసినప్పుడు ఆయన స్థానంలో ప్రత్యామ్నాయ అధికారిని నియమించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉన్నప్పటికీ,15 రోజులు గడిచినా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం




పూర్తయిన లబ్ధిదారులకు సంబంధించి పరిశీలనలు,తదుపరి దశల ప్రక్రియతో పాటు రెండో విడతలో అర్హులను గుర్తించే ప్రక్రియలోనూ హౌసింగ్ శాఖ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుంది.కానీ ఏఈ అందుబాటులో లేకపోవడంతో గ్రామాల నుంచి వచ్చే దరఖాస్తులు,లబ్ధిదారుల సమస్యలు,నిర్మాణాలకు సంబంధించిన పరిశీలనలు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయని ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుండగా,ఒక కీలక అధికారి పోస్టు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ లక్ష్యానికే ఆటంకం కలుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రోజులు గడుస్తున్నా అధికారిని నియమించకపోవడంతో లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తలకొండపల్లి మండలానికి శాశ్వత హౌసింగ్ ఏఈ ని వెంటనే నియమించాలని,అప్పటివరకు ప్రత్యామ్నాయ అధికారిని ఏర్పాటు చేసి నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.పేదల ఇళ్ల విషయంలో అధికారుల కొరత పేరుతో ఒక్క రోజు కూడా జాప్యం జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోస్తావ వేడుకలు

చిన్నారుల ఆరోగ్యం కోసం నిత్యం పౌష్టికాహారం

తాండూర్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):- చిన్నారుల ఆరోగ్యం కోసం నిత్యం పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో పోషణ్ మాసొస్తవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక అంగన్వాడీ టీచర్ వసంతమాల చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తాండూర్ మండలంలోని 16వ వార్డు నెంబర్ హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం రోజు ఓషన్ మాసొస్తవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాన్ని అందంగా ముస్తాబు చేసి పండుగ వాతావరణం నెలకొల్పేలా సిద్ధం చేశామని చెప్పారు. పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు మంచి ఆరోగ్యం అందించే ఆహారంలో భాగంగా గుడ్లు, అరటిపండ్లు, ఆపిల్స్, టమోటాలు, మిల్లెట్స్, బాలామృతం ప్యాకెట్లు, పాలు వంటి పోషక విలువలున్న ఆహార పదార్థాలను అమార్చి తల్లులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. చిన్న "పిల్లల్లో





రక్తహీనత, ఎదుగుదల లోపం రాకుండా ఉండాలంటే పుట్టినప్పటి నుంచి 6 ఏళ్ల వరకు సరైన పోషణ అందించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు కూడా సమతుల్య ఆహారం తీసుకోవాలని అదేవిదంగా రోజు అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న బాలామృతం, గుడ్లు, పాలను ప్రతిరోజూ వినియోగించుకోవాలని సూచించారు.ఆరేళ్లలోపు పిల్లల్లో సగానికి పైగా పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లలకు పోషణ మాసం ఎంతో కీలకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ఆయా, చిన్నారుల తల్లులు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# టూబిహెచ్‌కే అధ్యక్షుడి గా శ్రీధర్,

ప్రధాన కార్యదర్శి గా అమరేందర్ ఏకగ్రీవ ఎన్నిక

**బోడుప్పల్, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్‌నగర్ ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా చిప్పల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా తుక్కోజీ అమరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగాళ్ల యాదగిరి మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా చిప్పల శ్రీధర్ తన సహకారంతో కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల కోరిక మేరకు శ్రీధర్‌కు మరోసారి అధ్యక్షుడిగా అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. నూతన కమిటీ కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.అధ్యక్షుడిగా ఎన్నికైన చిప్పల శ్రీధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించిన దానగాళ్ల యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సహకారంతో కాలనీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానన్నారు. గత రెండేళ్లుగా తనతో కలిసి పనిచేసిన కమిటీ సభ్యులు, మహిళలు, లబ్ధిదారులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోపు రాములు, కాలనీ యూత్ అధ్యక్షులు గడ్డి రమేష్, కమిటీ సభ్యులు, మహిళలు, డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐదు లక్షలతో నిధులతో నూతన వీధిలైట్లు ప్రారంభం

ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు

మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య

**షాబాద్ అక్టోబర్ 6 ( ప్రజా జ్యోతి )** సంకేపల్లి గూడ గ్రామంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన వీధిలైట్లను మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీధిలైట్ల ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య సహకారంతో గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి, మౌలిక వసతులను మెరుగుపరుస్తామని చెప్పారు. సంకేపల్లి గూడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య పేర్కొన్నారు. నూతన వీధిలైట్లు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# వివాహిత అదృశ్యం

భర్తతో ఉండనంటూ ఫోన్ చేసినట్లు సమాచారం

మేనత్త కుమారుడిపై భర్త అనుమానం

**చేవెళ్ల, అక్టోబరు 06(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ఎన్‌కేపల్లిలో ఓ వివాహిత అదృశ్యమైన ఘటనపై చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన కొలగళ్ల సుధాకర్ (33) కూలీగా పనిచేస్తున్నాడు. ఈ నెల 4న ఉదయం 9 గంటలకు పనికి వెళ్లి రాత్రి 9 గంటలకు ఇంటికి వచ్చేసరికి భార్య శిరీష (22) కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఈ నెల 6న ఎర్లపల్లి గ్రామ ఉపసర్పంచ్ దయాకర్ సుధాకర్‌కు ఫోన్ చేసి.. శిరీష తనకు ఫోన్ చేసి భర్తతో ఇకపై వైవాహిక జీవితం కొనసాగించనని చెప్పినట్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో సుధాకర్ తన భార్య అదృశ్యం విషయంలో ఎర్లపల్లికి చెందిన తన మేనత్త కుమారుడు గణేష్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు చేవెళ్ల పోలీసులు క్రైం నంబర్ 685/2026, యూహెచ్ ఉమెన్ మిస్సింగ్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన శిరీష వయస్సు 22 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5.2 అడుగులు, గోధుమ రంగు ఛాయ కలిగి ఉంటుందని, తెలుగు మాట్లాడుతుందని పోలీసులు తెలిపారు. అదృశ్యమైన సమయంలో ఆరెంజ్ రంగు చీర ధరించి ఉందని పేర్కొన్నారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు చేవెళ్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కావాలి

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, అక్టోబర్ 6.(ప్రజా జ్యోతి):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జయలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన ఓటర్స్ ఎన్విరాన్మెంట్ అవేర్నెస్ ప్రోగ్రాం లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ జాన్, ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో భాగస్వాములు అయ్యేలా కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# 27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారం

ప్రపంచంలో ఎక్కడా లేదు??

తెలంగాణలోనే తొలిసారి.. విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి

బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు..

మళ్లీ వచ్చేది ఎందుకో చెప్పాలి

సంక్షేమం ఉచితం కాదు.. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి:

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఉచితం కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున తోడ్పడతారని, తద్వారా జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని చెప్పారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.??రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యవంతమైన మానవ వనరుగా ఎదుగుతారని చెప్పారు. అందుకే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చిన్ననాటి నుంచే నాణ్యమైన ఆహారం అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని వివరించారు.

# శాతవాహనలో ఆదాయపు పన్ను రిటర్న్స్, జీఎస్టీ ఫైలింగ్‌పై రెండు రోజుల కార్యశాల

ప్రతి పౌరుడికి ఆదాయపు పన్ను, జీఎస్టీపై అవగాహన అవసరం

ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్

""పన్నులపై అవగాహనతోనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యం- ఆచార్య కృష్ణ చైతన్య"



**కరీంనగర్** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అకడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ? 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా "ఆదాయపు పన్ను రిటర్న్స్ జీఎస్టీ ఫైలింగ్‌పై రెండు రోజుల ప్రాక్టికల్ స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్" కు అధ్యక్షత వహించిన కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ, తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవ జీవితంలో అన్వయించుకునే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు వివిధ పన్నుల ద్వారా భాగస్వామి అవుతున్నారని తెలిపారు. ఆదాయపు పన్నుతో పాటు వివిధ రకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పన్నులు చెల్లించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా దేశాభివృద్ధికి అందించే సహకారమని పేర్కొన్నారు. ముఖ్యంగా వాణిజ్యశాస్త్ర విద్యార్థులు పన్నుల వ్యవస్థ, పన్ను చట్టాలు, రిటర్నుల దాఖలు వంటి అంశాలపై ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, వస్తు సేవల పన్ను నిత్యజీవితంలో అంతర్భాగమైందని వివరించారు. ప్రతి కుటుంబం నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయడం ద్వారా జీఎస్టీ వ్యవస్థతో సంబంధం కలిగి ఉంటుందని తెలిపారు. మనం కొనుగోలు చేసే వస్తువుల ధరల్లో పన్నుల ప్రభావం ఉంటుందని, అందువల్ల సామాన్య ప్రజలు సైతం అవగాహన పెంపొందించుకోవాలని సూచిస్తూ పన్నులపై అవగాహనతో ఆర్థిక క్రమశిక్షణకు, బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఉస్మానియా వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి ఆచార్య కె. కృష్ణ చైతన్య మాట్లాడుతూ, వాణిజ్యం లేని సమాజాన్ని ఊహించలేమని, మానవ జీవితంలో ప్రతి రోజూ అనేక కార్యకలాపాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాణిజ్యంతో ముడిపడి ఉంటాయని వివరించారు. వస్తువుల కొనుగోలు, విక్రయాలు, బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, పెట్టుబడులు, వ్యాపార లావాదేవీలు వంటి అంశాలు వాణిజ్యశాస్త్ర ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయన్నారు . ప్రస్తుత కాలంలో వాణిజ్యశాస్త్రానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆదాయపు పన్ను, జీఎస్టీ, అకౌంటింగ్, ఆడిటింగ్, టాక్స్ కన్సల్టెన్సీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో విద్యార్థులకు అనేక ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే వృత్తిపరంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న చార్టర్డ్ అకౌంటెంట్ సీఏ డి. నిరంజన చారి మాట్లాడుతూ, వ్యక్తులు, వ్యాపార సంస్థలు ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడంలో, జీఎస్టీ నమోదు, రిటర్నుల సమర్పణ, పన్నుల గణన, చట్టపరమైన నిబంధనల అమలులో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. ఆదాయపు పన్ను రిటర్న్ అంటే ఏమిటి, ఎవరు దాఖలు చేయాలి, ఆదాయ వివరాలు, పాన్ కార్డు, ఫారం-16 తదితర పత్రాల ప్రాముఖ్యత వంటి ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. వర్క్‌షాప్ కన్వీనర్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి, ఉపకులపతి ఓఎస్డీ డాక్టర్ డి. హరికాంత్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆదాయపు పన్ను, జీఎస్టీకి సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు రిటర్నులను స్వయంగా దాఖలు చేసే విధానంపై ఆచరణాత్మక శిక్షణ అందించడమే ఈ రెండు రోజుల వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కో-కన్వీనర్లు డాక్టర్ కె. తిరుపతి, డాక్టర్ బి. నరేష్, డాక్టర్ బి. పరశురాములు, వాణిజ్యశాస్త్ర విభాగ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ కళాశాలల విద్యార్థులు, విశ్వవిద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమర్థులను ప్రధాన మంత్రులను చేసిన ఘనత కాంగ్రెస్‌దే

## -ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్** దేశానికి సమర్థవంతమైన నాయకులను ప్రధాన మంత్రులుగా అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం బెజ్జంకి మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ నుంచి డాక్టర్ మన్మోహన్ సింగ్ వరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన మంత్రులంతా సమర్థవంతమైన పాలన అందించారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ వంటి కీలక సంస్కరణలు చేపట్టి పేదల పక్షాన నిలిచారని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో సాంకేతిక విప్లవానికి బాటలు వేశారని, పీవీ నరసింహారావు సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని చెప్పారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో విదేశీ పెట్టుబడులకు మార్గం సుగమం చేయడంతో పాటు ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఆధార్ వంటి పలు కీలక కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. 65 మంది లబ్ధిదారులకు రూ.25.49 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయంబెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, 41 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులతోపాటు మరో 12 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 65 మంది లబ్ధిదారులకు రూ.25.49 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరైనట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పేద కుటుంబాలకు కొంతమేరకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం లబ్ధిదారులు చాలా కాలం వేచి చూడాల్సి వచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెక్కులను త్వరితగతిన మంజూరు చేసి అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, బెజ్జంకి ప్యాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, పార్టీ జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవకతవకల ఆరోపణలపై రెవెన్యూ అధికారుల విచారణ



**షాబాద్ అక్టోబర్ 6 ( ప్రజా జ్యోతి )** షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడ గ్రామంలో భూముల రి సర్వే నిర్వహించారు గ్రామంలోని సర్వేనెంబర్ 483 లో ఉన్న భూములకు సంబంధించి రెవెన్యూ శాఖలో అవకతవకలు జరిగాయి అంటూ ఆరోపణలు రావడంతో అధికారులు ఈ చర్యలు చేపట్టారు ఈ నేపథ్యంలో షాబాద్ మండల తాసిల్దార్ ఎండి అన్వర్ ఆదేశాల మేరకు భూములు క్షేత్రస్థాయిలో పరిశీలించి రి సర్వే నిర్వహించారు గ్రామ సర్పంచ్ గుత్తి చెన్నయ్య మాజీ ఎంపిటిసి మద్దూరు పాండు ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 483 లోని భూముల హద్దులు విస్తరణం అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించారు రీసర్వే ద్వారా భూములు వాస్తవ పరిస్థితి రికార్డులో ఉన్న వివరాలు మధ్య ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయని అంశాలపై స్పష్టత వచ్చే అవకాశముంది అధికారులు నిర్వహించే సర్వే నివేదిక ఆధారంగా రికార్డుల పరంగా భూములను కోల్పోయిన బాధితులకు న్యాయం జరిగిందని గ్రామస్తులు తెలిపారు

# క్రిశాంక్ అరెస్ట్‌ను ఖండిస్తూ నిరసన

ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని అరెస్ట్ చేయడం సరికాదు: ముద్దం నర్సింహా యాదవ్



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి):** మన్నే క్రిశాంక్ అరెస్ట్‌ను ఖండిస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజల గొంతుకగా నిలిచే నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. క్రిశాంక్‌ను వెంటనే విడుదల చేసి, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అన్యాయాలను ప్రశ్నించడంలో తాము ఎప్పటికీ వెనక్కి తగ్గబోమని ముద్దం నర్సింహ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రెటరీ మేకల హరినాథ్, పిట్ల రాజు, గణేష్, పోచయ్య, జెకె, ఐలేష్, సాయి, బాబు, పెంటయ్య, మాధవ్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మరో భారీ బంగారం పట్టివేత

శంషాబాద్ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు తనిఖీలు

2.25 కోట్ల విలువైన 1 కిలో 481 గ్రాముల విదేశీ బంగారం స్వాధీనం, ఒకరు అరెస్ట్



**రాజేంద్రనగర్, అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) హైదరాబాద్ జోనల్ యూనిట్ మరో భారీ స్మగ్లింగ్‌ను భగ్నం చేసింది. డిఆర్ఐ అధికారులు పక్కా సమాచారంతో ఓ విదేశీ ఇన్‌బౌండ్ ఫ్లైట్‌లో విదేశీ బంగారం దాచి తీసుకువస్తున్నారని, దానిని అదే ఫ్లైట్‌లోని ఓ ప్రయాణికుడు తనతో పాటు హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని ప్లాన్ చేసినట్లు సమాచారం వచ్చింది. అదే విమానంలో త్రిచ్చి నుండి హైదరాబాద్‌కు చేరుకున్న ప్రయాణికుడిని డిఆర్ఐ అధికారులు అడ్డుకుని తనిఖీ చేశారు. తనిఖీలో అతని శరీరానికి అమర్చిన ప్రత్యేక పౌచ్‌లో దాచిన బంగారం బయటపడింది. నీలం రంగు అంటుకునే టేప్, కార్బన్ పేపర్‌తో చుట్టిన 6 బంగారు ముక్కలు లభ్యమయ్యాయి. మొత్తం బరువు 1,481.780 గ్రాములు. వీటి విలువ సుమారు లిరూ.2.25 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. దర్యాప్తులో ఆ ప్రయాణికుడు తెలిపిన వివరాల ప్రకారం, విదేశీ రూట్‌లో విమానం లోపల దాచిన బంగారాన్ని తాను అందుకున్నానని చెప్పాడు. కస్టమ్స్ చట్టం-1962 కింద బంగారాన్ని జప్తు చేసి, ప్రయాణికుడిని అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా బంగారం, ఇతర కాంట్రాబ్యాండ్ స్మగ్లింగ్‌ను అడ్డుకోవడంలో డిఆర్ఐ నిరంతరం ఇంటెలిజెన్స్ ఆధారిత చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు.

## ఖరీఫ్ ఎరువుల పంపిణీ విజయవంతం, పకడ్బందీగా ఎరువుల సరఫరా

గత ఖరీఫ్ తో పోల్చుకుంటే 35 వేల టన్నుల వాడకం తక్కువఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల పంపిణీ విజయవంతంగా జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తుగానే ఎరువులను పొజిషన్ చేయడం, షిప్‌మెంట్లను వేగంగా రాష్ట్రానికి తీసుకురావడం, ఫెర్టిలైజర్ యాప్ ద్వారా పంపిణీని పర్యవేక్షించడం వంటి చర్యలతో ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించామని మంత్రి పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎరువుల లభ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తుగానే స్టాక్స్‌ను పొజిషన్ చేయడంతో పాటు, దిగుమతి చేసుకునే ఎరువుల విషయంలో షిప్‌యార్డుల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేశామని చెప్పారు. షిప్‌మెంట్లు ఆలస్యం కాకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ, షిప్‌యార్డుల నుంచి రాష్ట్రానికి ఎరువులు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.?ఫెర్టిలైజర్ యాప్‌తో పంపిణీలో పారదర్శకత...కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫెర్టిలైజర్ యాప్‌ను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసి, ఎరువుల పంపిణీ ప్రక్రియను డిజిటల్ విధానంలోకి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. ఈ విధానం ద్వారా ఎక్కడ ఎంత ఎరువుల నిల్వ ఉంది.. ఎంత పరిమాణంలో బుకింగ్ జరిగింది.. ఎంత మేరకు రైతులు ఎరువులను కొనుగోలు చేశారు అనే వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం